THE ANDHRA PATRIKA, MADRAS
ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1

ఆంధ్రపత్రిక

Regd No M, 1118 సంపుటం 38 సంచిక 87 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO. గురువారం 28-6-1951 వెల 1 అణా.

శ్రీమద్భగవద్గీత
గ్రంథకర్త శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆర-వ ముద్రణము
వెల రు. 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

'పర్షియాలో పరిస్థితి తీవ్రంగా ఉంది'-మారిసన్ హెచ్చరిక

కమ్యూనిస్టు ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు ఆసియాకు అమెరికా ఆర్థిక సహాయం అవసరం

సెనెట్ విదేశాంగవ్యవహారాల ఉపసంఘ విచారణలో ఎచిసన్ విజ్ఞప్తి

వాషింగ్టన్, జూన్ 26 ఇతర దేశాల ఆర్థికాభివృద్ధికి, సైనికాభివృద్ధికి అమెరికా తలపెట్టిన బ్రహ్మాండమైన కార్యక్రమము అమెరికా క్షేమానికి అత్యవసరమని అమెరికా వైదేశికశాఖమంత్రి డీన్ ఎచిసన్ కాంగ్రెసు విదేశాంగ వ్యవహారాల సంఘం యెదుట సాక్ష్యమిస్తూ చెప్పారు

విదేశాలకు 850 కోట్ల డాలర్ల సహాయం పంపేబిల్లును ఆమోదించాల్సిందని ఆయన కమిటీవారిని కోరుతూ రష్యా దురాక్రమణాన్ని ఆపాలన్నారు రష్యా అవలంబిస్తున్న విధానాలు స్వతంత్రదేశాల స్వేచ్ఛకు పూర్వప్రమాదకారులుగా వున్నవన్నారు ఈ బిల్లును ఆమోదించి నట్లయితే అమెరికా మిత్రులు ఆర్థికంగానూ సైనికంగానూ బలపడతారని, అమెరికాకు, అమెరికా మిత్రులకు మధ్య మిత్ర బంధాలు ధృఢపడతవని ఎచిసన్ చెప్పుతూ ఈ ద్రవ్యాన్ని దేశంలో ఖర్చు పెట్టడంకంటె ఇతర దేశాలలో ఖర్చు పెట్టడం వల్ల అమెరికాకు ఎక్కువ భద్రత చేకూరుతుందన్నారు మొదట చిన్న రాజ్యంగావున్న కూస్కా 500 సంవత్సరాముల దురాక్రమణలవల్ల గొప్ప సామ్రాజ్యమైనది అయిన చెప్పుతూ ఈ దురాక్రమణను ఆపివేయాలన్నారు రష్యా విస్తరణాన్ని, ఆపాలంటే రష్యా యొక్క దాడి చేస్తుందో అక్కడక్కడ ఆ దాడులను అరికట్టడమూ, సమష్టిబలాన్ని అభివృద్ధి చేయడమూ, సమష్టిబలానికి ఆధార భూతమైన రాజకీయ సంబంధాలను దృఢపరచడమూ అవసరమని ఎచిసన్ అన్నారు. ఈ 850 కోట్ల డాలర్లలో 220 కోట్లు ఆర్థికాభివృద్ధికని, తక్కినది సైనిక సహాయమని ఆయన చెప్పారు. ఆర్థిక సహాయమూ, సాంకేతిక సహాయమూ, సైనిక సహాయము మూడూ ఈ బిల్లులో చేరివున్నవన్నారు. ఈ మూడిటికీ సన్నిహిత సంబంధమున్నదన్నారు ఈ బిల్లును ఆమోదించ వలసిందని ఎచిసన్ కమిటీవారిని ఉద్బోధించారు.

కమ్యూనిజమ్ యెడల భారత ప్రభుత్వ వైఖరి

అమెరికన్ విదేశాంగశాఖ ఉపమంత్రి అభిప్రాయం

వాషింగ్టన్, జూన్ 26: ఒకకొత్త రకమైన సామ్రాజ్య తత్వాన్ని మధ్యప్రాచ్య దేశాలకు అంటగట్టాలని రష్యా చూస్తున్నదని, ఆప్రాంత దేశాలకు రష్యాయే నిజమైన ఉపద్రవకారి అని అమెరికన్ వైదేశికశాఖ ఉపమంత్రి జార్జి మాక్గీ ఒక అమెరికన్ పత్రికా ప్రతినిధితో ప్రత్యేకంగా ప్రసంగిస్తూ చెప్పారు

భారతదేశంలో కమ్యూనిజము ఒక సమస్యగా పరిణమించిందా? అనిఅడిగ్గా మాక్గీ ఇలా అన్నారు: "అంతరంగికమైన కమ్యూనిజమువల్ల కలిగే ఉపద్రవం భారత ప్రభుత్వానికి బాగా తెలిసే వున్నది ఈ ఉపద్రవమునుండి దేశాన్ని రక్షించడానికి భారత ప్రభుత్వం ఇదివరకే చర్యలు తీసుకొన్నది కాని చెలపలి కమ్యూనిజము వల్లకలిగే ముప్పు యితర దేశాలకు తెలిసినంతబాగా భారత దేశానికి తెలిసినట్లు కనిపించదు దీనివల్లనే ఇతర దేశాల కమ్యూనిస్టులు దాడి చేయడాల ఆత్మరక్షణ చేసికొనే ఉద్దేశాన్ని భారతదేశం స్పష్టంగా ప్రకటించింది"

త్వరలోనే అంతర్జాతీయ సోషలిస్టుపార్టీ స్థాపన

ఫ్రాంక్ఫర్ట్, జూన్ 26. త్వరలోనే కమ్యూనిస్టేతర 'సోషలిస్టు ఇంటర్నేషనల్' (అంతర్జాతీయ సోషలిస్టుసమితి)ను స్థాపించటానికి నిర్విరామ ప్రయత్నాలు జరుగుతున్నవి. జూన్ 30 వ తేదీనుంచి జూలై 8 వరకూ ఇక్కడ జరిగే ఒక అంతర్జాతీయ సోషలిస్టు మహాసభలో ఈ సంస్థస్థాపన జరుగనుంది ఈ సమావేశానికి 30 దేశాల నుంచి, కోటిమంది సోషలిస్టులకు ప్రాతినిధ్యం వహించే ప్రతినిధులు 180 మంది రాగలరని తెలుస్తున్నది.

కిందటి మార్చిలో లండన్‌లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్టు కాన్ఫరెన్స్ కమిటీ (కోమిస్కో) సమావేశంలో, వేరుగా సోషలిస్టు ఇంటర్నేషనల్ స్థాపనలో కొత్తదానిని నెలకొల్పాలని తీర్మానించబడినది

ప్రజాస్వామిక సోషలిజం సూత్రాల నిర్వచన విషయమై 8 యూరపియన్ సోషలిస్టు పార్టీల ప్రతినిధులు నేడిక్కడ అంగీకారానికి వచ్చారు. 80 వ తేదీన ప్రారంభమయే సమావేశంలో ఈ నియమావళిని ఆధారంగా చేసుకుని చర్చలు జరుగుతవి.

వాషింగ్టన్, జూన్ 27: అధ్యక్షుడు ట్రూమన్ నిన్న జనరల్ నేలా ఉడు ను ప్రాచ్యంలోని అమెరికన్ విమాన బలానికి అధిపతిగా నియమించారు

కాశ్మీరు మధ్యవర్తిసహాయం భారత ప్రభుత్వానికి కావాలి

పండిత నెహ్రూగారి అభిప్రాయ వివరణ

ఢిల్లీ, జూన్ 26 ఇండోనేషియా ప్రెసిడెంటయిన సోకర్నోగారికిని డా॥ మహమ్మదు హట్టాగారికిని ప్రత్యుత్తరముగా భారత ప్రభుత్వ ప్రధాని నెహ్రూగారు తుదిది విధంగా వ్రాశారు:

కాశ్మీరు సమస్యను పరిష్కరించవలెననే ఆతురత భారతదేశానికి ఉంది ఈ పరిష్కార విషయములో అయిక్యరాజ్య సమితిచే నియమింపబడిన డా॥ గ్రాహాంగారి సహాయమును పొందుటకు భారత ప్రభుత్వము సంసిద్ధంగా ఉంది కాని, యుద్ధానికి దిగుతామని పాకిస్తాను తరచు బెదిరిస్తూ ఉండడమున్నూ, గర్జిస్తూ తూలబాడడమున్నూ వ్యవహార పరిష్కారానికి సహాయకరముగా లేవు. కాశ్మీరు విషయములో అక్రమంగా దండయాత్ర పాకిస్తాను జరిపియుండినప్పటికిన్నీ, కాశ్మీరులో కొంత ప్రాంతాన్ని యీ రోజు వరకు అక్రమంగా పాకిస్తాను ప్రభుత్వం అక్రమించుకొనియుండినప్పటికిన్నీ, సౌమ్యంగా వ్యవహార పరిష్కారం చేసికొనుటకు భారత ప్రభుత్వము విశ్వప్రయత్నం చేసింది. ఏమైనప్పటికీ కాశ్మీరుయొక్క భవిష్యత్తును కాశ్మీరు ప్రజలే నిర్ణయించవలసియున్నది

పాకిస్తాను ప్రధాన మంత్రియగు లియాకతాలీఖానుగారికి కూడా కాశ్మీరు వ్యవహారమును సౌమ్యంగా పరిష్కరించవలెనియు గ్రాహాంగారికి తోడ్పడవలెనియు కోరుచు నెహ్రూగారికి పంపిన తంతివార్తవంటి తంతి వార్తనే ఇండోనేషియా ప్రధాని పంపెను పాకిస్తాను ప్రధాని యగు లియాకతాలీఖాను గారుజూలై 16వ తేదీని ఇండోనేషియా యాముఖ్య నగరమైన జకార్తాకు వెళ్లెదరు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద మరి డిటెన్షన్ చేయవద్దు

అన్నిరాష్ట్రాలకూ కేంద్ర ప్రభుత్వ ఆదేశం

సికిందరాబాదు, జూన్ 26: దొంగ పత్రకమూ, అక్రమ విలువభూ మొదలైన, అవసర సరవరాల(కావుదేల)దట్టం కింద కిటికివచ్చే నేరాలు చేసినట్లు తెలియవచ్చిన వ్యాపారస్థులను ఇకమీదట ప్రివెంటివ్ డిటెన్షన్ చట్ట ప్రకారం ఎంత మాత్రమూ డిటెన్షనులో పెట్టవద్దనీ, మామూలు మేరకు ప్రాసిక్యూటుచేసి, మామూలు కోర్టుల్లో మామూలు పద్ధతిప్రకారం పలానా నేరం చేసినవంటూ స్పష్టంగా నేరంమోపి దాని సమంజసంని విచారణ జరిపించవలసిందిగా ఇండియా ప్రభుత్వంవారు దేశంలోని యావత్తు రాష్ట్ర ప్రభుత్వాలకూ సర్క్యులర్లు పంపినట్లు తెలుస్తున్నది

విశాఖపట్నం ఉపఎన్నిక

కాంగ్రెస్ అభ్యర్థిని పెట్టకుండుటకు కేంద్రపార్లమెంటరీబోర్డు నిర్ణయం

పోటీలేకుండా విశ్వనాథంగారు ఎన్నిక అయ్యే అవకాశం

కేన్నపట్నం, జూన్ 27 కేంద్ర పార్లమెంటరీ బోర్డు సూచనను అనుసరించి విశాఖ ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిగ పోటీ చేస్తున్న శ్రీ కందాళ సర్వేశ్వర శాస్త్రిగారిని ఎన్నిక పోటీనుండి విరమింపవలసిందిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు వారికి నేడు తంతిపంపారు. నిన్న నే శ్రీ కొన్నేటి విశ్వనాథం, కందాళ సర్వేశ్వరశాస్త్రిగార్లు తమ నామినేషన్లు దాఖలుచేశారు సర్వేశ్వరశాస్త్రిగారు తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోగా విశ్వనాథంగారు పోటి లేకుండా ఎన్నిక కాగలరు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, యిట్లు ప్రకటిస్తున్నారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘము ఎలక్షను కమిటీవారు వారిచ్చిన అధికారము ననుసరించి, ఆ. భా. కాంగ్రెసు సంఘాధ్యక్షుడు పార్లమెంటరీబోర్డు ఆమోదమునకు నిరీక్షిస్తూ, విశాఖపట్నం ఉపఎన్నికయందు కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేయమని శ్రీ సర్వేశ్వరశాస్త్రి గారిని కోరియుంటిని కాని యిపుడు ఆ. భా. కాం. సం. అధ్యక్షునివద్దనుండి పార్లమెంటరీబోర్డునుండి విశ్వనాథంగారికి పోటీచేయవద్దని సలహాపంపింది విశ్వనాథంగారు కాంగ్రెసు సభ్యత్వమునకు రాజీనామా నిచ్చిన తరువాత అసెంబ్లీ సభ్యత్వమునకు గూడా రాజీనామా నిచ్చి క్రమపద్ధతిని ప్రవర్తించిరి పెద్ద నాయకులను కృపలాని, రంగా, ప్రకాశంగార్లు కూడా యిట్లు చేయలేదు. కనుక, యింతే సక్రమంగా ప్రవర్తించిన వ్యక్తిపై కాంగ్రెసు పోటి చేయకుండుట మర్యాదగనుండునని పార్లమెంటరీ బోర్డు వారు నిశ్చయించారు కాబట్టి కాంగ్రెసు సంఘం ఆ. భా. కాం. అధ్యక్షులను, పార్లమెంటరీబోర్డు ఆజ్ఞపూర్వకంగా యిచ్చిన యీ సలహాను అంగీకరించెను. సర్వేశ్వరశాస్త్రిగారు నిన్న నామినేషను దాఖలుచేసియుంటే ఉపసంహరించుకోమని కోరుచు నేనే వారికి తెలియజేస్తిని.

నాకు వచ్చిన తంతివార్త ప్రతిపదార్థం యిచట తెల్పుచున్నాను

"20 తే. మీ లేఖ, 22 వ తే తంతివార్త అందినది శ్రీ టి. విశ్వనాథంగారి రాజీ

(2-వ పేజీ చూడుడు)

భారతదేశానికి కాశ్మీరు మధ్యవర్తి గ్రహం ప్రయాణం

రష్యాకు 25 ఆటంబాంబులు ఉన్నవట

ఒటావా, జూన్ 27: రష్యాకు 25 ఆటంబాంబులు కాని, అంతకన్న ఎక్కువ బాంబులు కాని ఉండవచ్చునని కెనడా రక్షణ శాఖా మంత్రి బ్రూస్ క్లార్క్ నిన్న చెప్పారు.

ఒట్టావా సర్వీసు క్లబ్‌లో ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా చెప్పారు "కెనడాలో 7 ప్రదేశాలపై ఆటంబాంబులదాడి జరిగే అవకాశం ఉన్నది"

రావల్పిండి కుట్రకేసు

కరాచీ, జూన్ 26: రావల్పిండి కుట్రకేసు ముద్దాయిలు తమను విచారిస్తున్న కాలం క్రమవిరుద్ధమని నేటి విచారణలో సవాలు చేశారు కాని విచారణ సంఘంవారు ఆ అభ్యర్థనను తోసిపేశారు.

న్యూయార్కు, జూన్ 26: కాశ్మీరు వివాదమునుపరిష్కరించుటకై అయిక్యరాజ్య సమితిచే మధ్యవర్తిగా నియమింపబడిన డా॥ ఫ్రాంకు పి. గ్రాహాంగారు అమెరికానుండి ఇండియాకు ప్రయాణమైరి. వీరు నేటిరాత్రి అయిడిల్ వైల్డు విమానాశ్రయంనుంచి బయలుదేరిరి. వీరివెంట 4 గురు సహాయోద్యోగులు కలరు. వీరు అమెరికానుంచి విమానంమీద పసిఫిక్ పసారిస్కునుపోయి తిరుగో రాజధాని చేరుదురు. అచటినుండి డల్లీకివచ్చెదరు గ్రాహాంగారు నిర్వహించబోవుచున్న వ్యవహారమునుగూర్చి ప్రస్తుతము ఏవిధమైన అభిప్రాయ ప్రకటనలు చేయదలచుకోలేదన్నారు. అలా అభిప్రాయ ప్రకటనలు చేస్తే తాము చేయబోయేపనికి భంగం కలుగుతుందన్నారు వీరు అమెరికాలో విమానాశ్రయం వద్దనుంచి బయలుదేరినప్పుడు అయిక్యరాజ్య సమితిలోని పాకిస్తాను ప్రతినిధి వర్గము హాజరైనారికి విడ్కోలూ సంగెను సమితిలోని భారత ప్రతినిధివర్గము విమానాశ్రయానికి హాజరుకాలేదు

గ్రాహాంగారివెంట- (1) ప్రధాన కార్యదర్శిగా పెట్రూక్ స్మిట్‌గారు (2) రాజకీయ సలహాదారుగా డేవిడ్ బ్లిస్ స్టాఫ్‌గారును వస్తున్నారు. వీరిద్దరు అయిక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి కార్యాలయంలోని ఉద్యోగులు. వీరుగాక, భద్రతామండలి వ్యవహారశాఖలోని రాజకీయవిషయ న్యాయశాస్త్ర విషయ సలహాదారైన మిస్టరీయులు మారిలుగారును డా॥ గ్రాహాంగారికి సాంత్వనులు

ఆఫీసరైన కర్నలు రాబర్టు హాకాసుగారు కూడా వస్తున్నారు. మరికొందరు ఇంకా బృందంగా న్యూయార్కునుండి లేపువిమానం మీద బయలుదేరతారు ఈరెండవబృందంలో గ్రాహాంగారికి సైనిక వ్యవహార సలహాదారైన జనరలు జాకబు డెవర్సుగారు కలరు

స్త్రీలకు పురుషులతో సమానవేతనం

—(o)—

అంతర్జాతీయ కార్మికసంస్థ ఆమోదం

జెనీవా, జూన్ 26: స్త్రీలకు పురుషులతో పాటు సమానవేతనం నివ్వవలెననే ప్రతిపాదనకు అంతర్జాతీయ కార్మిక సంస్థ నేడు తొలి ఆమోదాన్ని యిచ్చినది 108 మంది అనుకూలంగానూ 35 మంది ప్రతికూలంగానూ వోటు చేశారు.

చర్చలో యజమానుల ప్రతినిధులు ప్రతిపాదనను వ్యతిరేకించారు. ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, దక్షిణాఫ్రికా ప్రభుత్వాల ప్రతినిధులు కూడా వ్యతిరేకించారు ఇండియా పాకిస్తాన్, బ్రిటన్, కెనడా, నార్వే స్వీడెను, డెన్మార్కు, బర్మా ప్రభుత్వాల ప్రతినిధులు తటస్థంగా ఉన్నారు.

ఇంక ఈ ప్రతిపాదన ముసాయిదా కమిటీకి పంపబడి, సవరణలయిన తరవాత జనవరి గురువారంనాడు, తుది ఆమోదానికి వస్తుంది

ఉత్తర ప్రదేశ మంత్రికి కారు ప్రమాదం

లక్నో, జూన్ 26. ఉత్తరప్రదేశ్ పోలీసు నాయకుడు ఆచార్య నరేంద్రదేవ్, సస్లయి మంత్రి సి. బి. గుప్తాగార్లు ప్రయాణం చేస్తున్న కారు నేటి ఉదయం ఒక పామాన్ల కాగితో దీకొట్టుకున్నందువల్ల ఉభయులూ స్వల్పంగా గాయపడ్డారు.

అబదాన్ రేవుకు బ్రిటిష్ యుద్ధ నౌక ప్రయాణం

కామన్స్‌సభలోవిదేశాంగమంత్రిసమీక్ష

లండన్, జూన్ 26 నూనె తగాదా కేంద్రమైన అబదాన్ రేవుకు తక్షణం బయలుదేరవలసినదని బ్రిటిష్ క్రూయిజర్ మారిషస్‌కు ఉత్తరువు చేయబడినదని బ్రిటిష్ విదేశాంగమంత్రి మారిసన్ నేడు కామన్స్‌లో వెల్లడించారు నూనె సమస్యపై ఇంతవరకూ ఎన్నడూ ప్రదర్శించని దృఢవైఖరిని ఆయన ప్రకటిస్తూ, పర్షియాలో ఇటీవల పరిస్థితులు చాల విషమించినవని అన్నారు బ్రిటిష్ పౌరులను పర్షియా ప్రభుత్వం రక్షించలేకపోతే, బ్రిటనే స్వయంగా చర్యలు తీసుకోగలదని ఆయన హెచ్చరించారు

మారిషస్ నౌక నేటిరాత్రికి అబదాన్‌కి దక్షిణంగా 40 మైళ్ల దూరాన కటల్ అరబ్ నదీముఖద్వారంలో బాహ్రీన్ ద్వీపందగ్గర ఉన్నది.

అబదాన్‌లో ఉన్న బ్రిటిష్ టాంకర్ నౌకలన్నీ తక్షణమే పర్షియానువిడిచిపెట్టిరావలసినదనీ, అవసరమయితే నూనెను గిడ్డంగులలోనే కుమ్మరించి రావలసినదనీ ఉత్తరువు నివ్వబడినవని కూడా మారిసన్ చెప్పుకొచ్చారు

మారిషస్ నౌక నేటి మధ్యాహ్నానికి పర్షియా తీరానికి చేరుతున్నట్లు ప్రమాణం గలది ఇందులో 50 మంది నౌకాదళ సైనికులు, 680 మంది నావికులు ఉన్నారు.

నేడు బ్రిటిష్ పార్లమెంటులో జరిగిన చర్చలో మాట్లాడుతూ మారిసన్ ఇంకా తెలిపిన విషయాలను వివరించారు:

"అంతర్జాతీయ న్యాయాన్ని పట్టి బ్రిటిషు పౌరులను రక్షించే బాధ్యత పర్షియా ప్రభుత్వంమీద ఉన్నది. బాధ్యతనని చేయలేకపోతే బ్రిటనే తగిన చర్యలు తీసుకోగలదు అతిస్వల్ప వ్యవధిలోనే తగిన చర్యలు తీసుకోబడినవని పార్లమెంటుకు హామీ ఇస్తున్నాను. ఆ చర్యలున్నిటిని వివరించటానికి వీలు లేదు కాని మారిసన్ క్రూయిజర్‌ను అక్కడికి పంపుతున్నామని మాత్రం చెల్లడిస్తున్నాను

నూనె టాంకర్ల అధికారులు, పర్షియన్ కంపెనీ పేరనే రసీదు లివ్వాలనీ, నూనె కంపెనీ ఉద్యోగులకు విడ్రోహచర్యలవల్లనూ అన్యయింప జేయాలనీ పర్షియా ప్రభుత్వం ప్రయత్నించేటయితే బ్రిటిషు కంపెనీ ఉద్యోగులు కొద్ది రోజుల్లోనే కార్యక్రమాన్ని నిలిపివేయవలసి వస్తుంది ఆ రసీదులు మీద టాంకర్లు యజమానులు సంతకం చేసేది లేదు అవన్నీ తిరిగి రావలసినదని ఉత్తరువివ్వబడినవి.

పర్షియా విడ్రోహ నివారణ చట్టం అమలు జరిగితే బ్రిటిష్ ఉద్యోగుల పరిస్థితి దుర్భరం కాగలదు. అందువల్ల నే విడ్రోహ నేరారోపణకు గురిఅయిన కంపెనీ మేనేజర్ ఇరాన్ వెళ్ళటానికి అనుమతించారు.

దక్షిణ పర్షియాలో క్లిష్టస్థితి

నూనె యంత్రాలలో తోక్యం కలిగించు పంపులే చాల ప్రమాదాలు, ప్రాణహాని కలుగుతుందని మేము పర్షియాకు హెచ్చరిక చేసి వున్నాము. ఇప్పుడు దక్షిణ పర్షియాలో అతి క్లిష్టమైన, అతి తీవ్రమైన పరిస్థితి వీర్యదశచ్చును దీనికి బాధ్యత పర్షియా ప్రభుత్వమే వహించవలసి ఉన్నది"

"క్రూయిజర్‌ను పర్షియాకు పంపడంవల్ల బ్రిటిషు పౌరులకు ప్రమాదం అధికమవుతుందేమో కిందటి గురువారమే 19 వ శతాబ్దపు సామ్రాజ్యవాదం వహించిందని చెప్పినట్లు మీరు ఈ చర్యను ప్రతిపాదించటం జరిగినదే ఎందువల్ల?" అని వామపక్ష కార్మిక సభ్యుడు హన్నాన్ ప్రశ్నించారు

అవాంతరం జరిగితే జాతి విమర్శకు గురికాకుండా ఉండే నిమిత్తం ఆ చర్య తీసుకున్నట్లు మారిజన్ జవాబిచ్చారు బ్రిటిష్ పౌరుల ప్రాణరక్షణకు ఇచ్చిన హామీలూ, వారి ఆస్తిపాస్తులకు అన్యయిస్తుందా అని కన్సర్వేటివ్‌లు ప్రశ్నించగా ఆ విషయమై తీసుకున్న ఒత్తిడి పెట్టవద్దని మారిజన్ కోరారు.

పర్షియాకు బ్రిటిషు టాంకు దళం

బాస్రా, (ఇరాక్), జూన్ 26: నేటి రాత్రి ఇక్కడికి వచ్చిన బ్రిటిష్ నౌక

(2-వ పేజీ చూడుడు)

మరియొక పౌరాణిక చిత్రరాజము
"శ్రీ గణేశుని" పుట్టుక మొట్టమొదటిసారి ప్రదర్శింపబడుతున్నది
ప్రాచీన పురాణముల నుండి కండి తెరకెక్కిన
కే పిక్చర్సువారి
శ్రీ గణేశ్ జన్మ
డైరెక్టర్: జయంత్ దేశాయ్
నటించినది: నిరూపరాయ్, త్రిలోక్‌కపూర్, జీవన్, ఉల్లాస్, తదితరులు
ఇపుడు ప్రదర్శింపబడుతున్నది
ప్రభాత్ టాకీస్ — విజయనగరం
రేపటినుండి విడుదల
మినర్వాటాకీస్ — కాకినాడ
మినర్వాటాకీస్ — విశాఖపట్టణం
రాధాకృష్ణ టాకీస్ — గుంటూరు
శ్రీ వెంకటేశ్వరటాకీస్ — తెనాలి
అతిత్వరలో
కృష్ణా పిక్చర్ పాలస్ — రాజమండ్రి
అదిగుడ్డిన్ రిలీజు

త్వరలో
త్వరలో
కృష్ణకుమారి నాగయ్య
నారాయణరావు ముక్తామల
నటించు
శాంతా ప్రొడక్షన్సు
అన్నార్తి
సంబాషణలు బలం డైరెక్షన్ & ఫొటోగ్రఫీ శ్రీధర్
పాటలు దేవులపల్లి కృష్ణశాస్త్రి
డిస్ట్రిబ్యూటర్సు ఆంధ్ర, గోదావరి కృష్ణా విజయవాడ
రాయలసీమ చిత్తూరు బాంబాయి జీవన్ ఫిల్మ్సు గుంటూరు
శాంతా ప్రొడక్షన్సు మద్రాసు 17

చీరాల మునిసిపాలిటీ

ఫారం నెం 5.

(మద్రాసు టౌను ప్లానింగు రూల్సులోని 34 (a) రూలుక్రింద నెం. 1 నోటీఫికేషను పబ్లికేషన్ నోటీసు)

ఈ క్రింద సవరించిన ప్రచురణ

చీరాల మునిసిపల్ ఆఫీసు నోటీసు బోర్డుమీద 14—8—51 తేదీన ప్రచురించబడినది.

చీరాల మునిసిపలు కౌన్సిలువారు మద్రాసు టౌను ప్లానింగు అక్టు 9(1) సెక్షను ననుసరించి యీ దిగువ సవరించిన ప్రకారము 27—5—1950 తేదీ గల సమావేశములో తీర్మానించి యున్నారని మద్రాసు టౌను ప్లానింగు అక్టు 10 సెక్షను ప్రకారము ప్రచురణ చేయడమైనది

మద్రాసు టౌను ప్లానింగు అక్టు 1920 (మద్రాసు అక్టు VII 1920) సెక్షను 9 (1) క్రింద చీరాల మునిసిపల్ కౌన్సిలు రిజల్యూషను నెం 80, 27—5—50-న తీర్మానములో ఈ క్రింద సవరించిన భూమిని చీరాల టౌను ఎక్స్టెన్షన్ డివెల్పింగ్ టౌను ప్లానింగు స్కీము ఏరియాగా తయారు చేయుటకు నిర్ణయించడమైనది.

5, 6, 7/1 నుండి 7/6, 8/1 నుండి 8/12, 9/1 నుండి 9/6, 10/1 నుండి 10/8, 11, 12/1 నుండి 12/11, 13/1 నుండి 13/6, 14/1 నుండి 14/4, 15/1 నుండి 15/7, 16, 17/1 నుండి 17/7, 18, 20/1, 20/2, 21/1 నుండి 21/6, 22/1 నుండి 22/6, 23 మరియు 24 టౌను సర్వే నెంబర్లు గల 9-వ వార్డు నందలి పై ఏరియా డివెల్పింగ్ టౌను ప్లానింగు ఏరియాగా అయివున్నది.

సరిహద్దులు :

ఉత్తరం : 9-వ వార్డు 1-వ బ్లాకులోని టౌను సర్వే నెంబర్లు 2,3, మరియు 4 నూనపడమర : నెం. 103 చీరాల కర్టివేషను

దక్షిణము : 9-వ వార్డు 2-వ బ్లాకులోని టౌను సర్వే నెంబర్లు 19, 20/8 నూనా, 10-వ వార్డులోని టౌను సర్వే నెంబరు 1 నీ, మిగిలిన భాగం నెం 103 చీరాల కర్టివేషను.

తూర్పు : మదరాసు దక్షిణ మహారాష్ట్ర రైల్వేవారిన్నీ పైస్కీముకు సరిహద్దులు

స్కీములో చేర్చబడిన యావత్తు భూమి యొక్క ప్లాను (మాప్ నెం 1) మునిసిపల్ ఆఫీసువద్ద ఆఫీసు గంటలలో తనిఖీ నిమిత్తము ఉంచబడును

2. 1920 మద్రాసు టౌను ప్లానింగు అక్టు 17 సెక్షను క్రింద కౌన్సిలుయొక్క గాని, జవాబుదారి గల అధికారియొక్క గాని, అనుమతి పొందనిదే సదరు స్కీములో యిమిడియున్న స్థలములో ఏ విధమైన కట్టడములు గాని, పనులుగాని, సదరు పనులకు కంట్రాక్టు గాని, ఎవరును చేయకూడదు.

3. ఈ టౌను ప్లానింగు స్కీము మద్రాసు టౌను ప్లానింగు అక్టు 14 సెక్షనుక్రింద గవర్నమెంటువారిచే మంజూరు చేయబడిన స్కీము ప్రకటన చేయబడిన తదనంతరము సదరు స్కీము ఏరియాలోని భూములకు (ఆస్తికి) విలువ హెచ్చుటవలన గాని, హెచ్చుటకు అవకాశములు ఏర్పడిన గాని మునిసిపలు కౌన్సిలువారు సదరు హక్కుదారునివద్దనుండి స్కీములో నిర్ణయించబడు యునిఫారము రేటుప్రకారము, లేటరుమెంటు కంట్రిబ్యూషను వసూలు చేయుటకు మదరాసు టౌను ప్లానింగు అక్టు 285 సెక్షనుప్రకారము చీరాల మునిసిపలు కౌన్సిలువారు హక్కును కలిగియున్నారు మరియు సెక్షను 25 (1) ప్రకారము సదరు చెల్లింపవలసిన లేటరుమెంటు కంట్రిబ్యూషను గవర్నమెంటువారికి చెల్లించబడు బ్యాండు, రివెన్యూ బగైరాలు చెల్లింపబడినమీదట సదరు ఆస్తిమీద భద్రు చార్జిగా యుండబడును. మరియు సంవత్సరమునకు నిర్ణయించిన కంట్రిబ్యూషను మొత్తమును అర్థసంవత్సరాలయిదాలమీద వసూలు చేయబడును.

4. మదరాసు టౌనుప్లానింగు రూల్సులోని 66-వ రూలు క్రింద :—

1 10-వ సెక్షను లేక 12-వ సెక్షనుక్రింద నోటిఫికేషను ప్రచురణ చేయబడిన తరువాత ఆ స్కీము ఏరియాలో భూమి భూమందు తన హక్కును యితరులకు ట్రాన్సుఫరు చేసినను, అట్లు యితరులు ఆ హక్కును ట్రాన్సుఫరు వల్ల పొందినవారు, సదరు ట్రాన్సుఫరు దస్తావేజు పృష్ఠింపబడిన లేదా రిజిస్టరుచేయబడిన 8 మాసములలోగా కమీషనరుగారికి నోటీసు ద్వారా సదరు హక్కును తెలియచేయవలెను

3. పైరూలు ప్రకారము ఇవ్వవలసిన నోటీసు కమీషనరుగారికి నిచ్చియుండకుండ ఫారము లో పత్రము చేయబడవలయును ఆ స్థితి హక్కు హక్కును కలిగియుండు వారు గాని, కమీషనరుగారు సదరు హక్కును పొందిన వస్తావేజులను బోజరుపెట్టవలెనని కోరినయెడల సదరు దస్తావేజు బోజరుపెట్టుటకు బాధ్యతి కలిగి యుండవలయును.

(2) 10 సెక్షను లేక 12 సెక్షనుక్రింద నోటిఫికేషను ప్రచురణ చేయబడిన తరువాత ఆ ఏరియాలోని భూ భాగమందు మరణించిన యెడల సదరు ఆస్తి పొందవలసిన హక్కుదారు ఆ మరణ తేదీనుండి ఒక సంవత్సరములోగా కమీషనరుగారికి లిఖితపూర్వక నోటీసు ద్వారా సదరు హక్కును తెలియపరచకయుండవలయును.

4. కమీషనరుగారికి తెలియపరచకయు సదరు ఆస్తిని ట్రాన్సుఫరు చేసి యున్న హక్కుదారుడు యితర సదుపాయములకు బాధ్యుడగుటయే గాక అట్లు ట్రాన్సుఫరు చేయబడిన ఆస్తిపై అసెస్ చేయబడిన లేటరుమెంటు కంట్రిబ్యూషను కూడా కమీషనరుగారికి తెలియపరచి మునిసిపాలిటీ రికార్డులలో సదరు సవరణ జరిగించుకొనువరకు చెల్లించుటకు బాధ్యుడగును మరియు

(a) ట్రాన్సుఫరు పొందినవారు కంట్రిబ్యూషను చెల్లించుటకు గల బాధ్యతే యందుగాని,

(b) సెక్షను 25 (1) క్రింద కౌన్సిలువారి ప్రథమ హక్కునందు పై నిబంధనలు ఏ విధముగా వర్తించజేరవు.

కమిషనరు,

16-6-51. మునిసిపల్ ఆఫీసు, చీరాల.

గంటల పంచాంగం

ఖర సం॥ జ్యేష్ఠ బ॥ దశమి

1951 సం॥ జూన్ 28 గురువారం

సూ॥ దశమి రా 2-15 అశ్వి రా 2-35 వర్జ్యం రా 10-15 ల 11-57 వ

బు॥ ఏకాదశి జూన్ 29 శుక్రవారం

సూ॥ ఏకాదశి రా 4-4 భర రా 5-0 వర్జ్యం వ 1-9 ల 2-55 వ

ఆంధ్రపత్రిక

ఒకశతాబ్దిని దిగువరించిన పత్రిక.

ఉత్కృష్టమగు తన మనఃబలమున కనగా నొకటుండు పదిపేయబడునిటి పత్రికలకును పత్రికధర్మపత్రికయు నెల్లన్ (మహాకవిపత్రము)

ఖర సం॥ జ్యేష్ఠ బ॥ దశమి

గురువారం

పర్షియా

కొరియాలో యుద్ధవిరమణ సంభవమని సమితివర్గములు ఆశాభావమును ప్రకటించుచుండగ, పర్షియాలో పరిస్థితులు క్షణక్షణము విషమించుచున్నవి అబదాన్ రేవుపట్నములో నూనెను నింపుకొని ప్రయాణమునకు సిద్ధముగ నున్న నౌకలు 'సరుకు'ను దింపివేసి ఖాళీగ వెళ్ళిపోయెను నూనెకంపెనీ మేనేజరు బ్రిటిష్ ప్రభుత్వాదేశానుసారము బస్రాకు వెళ్ళిరి. అవాంతర పరిస్థితులను ఎదుర్కొనుటకు అబదాన్ రేవుకు బ్రిటిష్ ప్రభుత్వము ఒక యుద్ధనౌకను కూడ పంపెను

ఇరువర్గములు రాజీమార్గమును వదలి ప్రత్యక్షదర్యలకు దిగుటతో పరిస్థితులు మరింత విషమించినవి పర్షియా ప్రభుత్వము తీసుకొనుచున్న దర్యలకు ప్రతీకారదర్యలు జరుపుటె ప్రస్తుతము బ్రిటిషు ప్రభుత్వ కార్యవిధానమైనట్లు కన్పించుచున్నది. ఆంగ్లో-ఇరానియన్ నూనె కంపెనీ ఆస్తిని యావత్తు స్వాధీనము చేసుకొనుటే పర్షియా ప్రభుత్వలక్ష్యము. ఆ లక్ష్యసాధనకు ఎవరెన్ని ప్రతిబంధకములు కల్పించినను ముస్సాదిక్ మంత్రివర్గము లక్ష్యము చేయదు.

ఈ మంత్రివర్గమును తొలగించుటకు బ్రిటిషుప్రభుత్వము ప్రచ్ఛన్నముగ జరిపిన ప్రయత్నములన్నియు విఫలమైనవి. ముసాదిక్ మంత్రివర్గము అధికారము నందున్నంతకాలము పర్షియాతో సమాధానము సాధ్యము గాదని విదేశాంగమంత్రి మారిసన్ ప్రకటించినపుడు, బ్రిటన్‌తో సమాధానమును కాంక్షించు వర్గములు ముసాదిక్ మంత్రివర్గమును తొలగించి క్రొత్త మంత్రివర్గమును నెలకొల్పునని బ్రిటిషు ప్రభుత్వము ఆశించెను అట్టిది జరుగలేదు పర్షియా పార్లమెంటు ముస్సాదిక్ మంత్రివర్గమునందు సంపూర్ణ విశ్వాసమును ప్రకటించెను తాము ఆశించినదానికి విరుద్ధముగ జరిగినపుడు, బ్రిటిషు ప్రభుత్వము ముస్సాదిక్ మంత్రివర్గముతో రాయబార ముల సాగించియుండవలసినది నూనె అమ్మకముపల్ల వచ్చిన మొత్తములో నాల్గవవంతును పరిహారముగా తాను జమవేసి మిగతా మొత్తమును పర్షియాకు చెల్లింపమని ముస్సాదిక్ పేసిన సూచన ఆధారముగ ఒడంబడిక కుదురుట అసాధ్యముగాదు. అమెరికా సూచనను కూడ తిరస్కరించి బ్రిటిషు ప్రభుత్వము తన రాయబారవర్గమును తిరిగి పిలిపించుట రాజనీతిజ్ఞతతో కూడిన చర్యగాదు

పర్షియాలోని బ్రిటిషు పౌరుల రక్షించుటకు, ఆంగ్లో-ఇరానియను కంపెనీ ఆస్తిని కాపాడుటకు పర్షియా ప్రభుత్వమునకు సామర్థ్యము లేదను నెపమున బ్రిటిషుప్రభుత్వము సైనిక చర్యలకు ఉపక్రమించిన అట్టి చర్య ఫలితములు పర్షియాకు మాత్రమె పరిమితమై యుండవు మంగళవారము కాహిరా నగరములో చేసిన ప్రకటనలలో పర్షియాను బెదరింపగలమని బ్రిటిషు విదేశాంగ మంత్రి భావించిన, వారు పర్షియా ప్రజల మనస్తత్వమును గ్రహించి యుండలేదనియె నెప్పవలెను. ఇప్పటికైనను బ్రిటిషు ప్రభుత్వము ఈ క్లిష్ట సమస్యను రాజీమార్గమున పరిష్కరించుకొనుటకే ప్రయత్నింపవలెను పర్షియా ప్రభుత్వముకూడ తీవ్ర చర్యలను జరిపి బ్రిటన్‌ను లొంగదీయ ప్రయత్నింపక సమాధాన పడుటకే ప్రయత్నింపవలెను.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం

జులై 11 న సమావేశంలో చర్చించే అంశాలు

విజయవాడ, జూన్ 27. జులై 11 న తిరుపతిలో జరుగబోయే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ పధ్యక్షత్వాలకు కొందరు యిచ్చిన రాజీనామాలవల్ల ఏర్పడిన ఖాళీ స్థానాలకు ఎన్నికలు జరిపే విషయమై చర్చలు జరుగగలవని పి సి సి కార్యాలయంవారివల్ల తెలుస్తున్నది విజయవాడ, కాకినాడ పురపాలకసంఘ అధ్యక్షుడు పదవులకు డా॥ టి. వి. ఎస్. చలపతిరావు, ఎ. వి. కాళేశ్వరరావుగార్లు యిచ్చిన రాజీనామాల ఫలితంగా ఏర్పడిన పరిస్థితిపై కూడా చర్చలు జరుగగలవని తెలుస్తున్నది ఇవికాక వ్యవసాయకూలీ కాంగ్రెసు, విద్యార్థి కాంగ్రెసు, ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆంధ్రశాఖల నిర్మాణం విషయం గూర్చి, పల్లకూరి పబ్లిక్ స్మారకనిధి ఆంధ్రశాఖ స్థాపన విషయం, చేనేత సత్యాగ్రహానికి సంబంధించిన కొన్ని విషయాలపై కూడా చర్చలు జరుగగలవని తెలుస్తోంది

ప్రజాపార్టీ కన్వెన్షను

శ్రీ టి. ప్రకాశంగారి ప్రకటన

మదరాసు జూన్ 27. అఖిలభారత ప్రజాపార్టీ కేంద్రకార్యవర్గ పధ్యక్షుడు శ్రీ టి ప్రకాశం పంతులుగారు యీక్రింది ప్రకటన చేస్తున్నారు

పాట్నాలో 16, 17 తేదీలందు కన్వెన్షను కూడి అఖిలభారత ప్రజాపార్టీ స్థాపించటానికి నిశ్చయించక పూర్వమే మేము ఆంధ్రలో ప్రజాపార్టీని, ఒక నాయకుడు ఉపన్యాసకుడు, కార్యదర్శి 60 మందిస్థాన పధ్యులుగల కార్యవర్గముతో స్థాపించి యుంటిమి పాట్నాలో జరిగిన కన్వెన్షను ప్రజాపార్టీ యేపద్ధతులపై నిర్మింపబడవలెనే విషయమై కొన్ని సూచనలను చేసియున్నది. తిరిగినంతి నుండి ప్రైమరీ పధ్యులు చేరి ఎన్నికలు జరగటానికి తగుమైన పరిస్థితి కలిగేవరకు ఎన్నికలు లేకుండానే ఆడ్‌హాక్ కమిటీలు స్థాపించినందువల్ల కార్యకర్తలు కార్యశీలురుగా జరుపుకొనవచ్చునని నియమము గావించినది.

ఆ నియమము ప్రకారం ప్రజాపార్టీ కన్వెన్షను విజయవాడలో జులై 1 వ తేదీని ఆడ్‌హాకు కమిటీ పధ్యులను ఎంచుకొని ఆపేర్ల నుకేంద్ర కమిటీ అంగీకారానికి సిఫార్సు చేయటానికి సమావేశపరుపబడుతోంది రాష్ట్రం మొత్తానికి ఆడ్‌హాక్ కమిటీ ఏర్పడినమీదటనే జిల్లా కమిటీల స్థాపన సాధ్యమగును. అందుచేత ఆంధ్ర ప్రజాపార్టీ కార్యపధ్యులుగా నున్నవారిని, పార్టీలో పధ్యులుగా చేరదలిచే యితరులను విజయవాడలో జులై 1 వ తేదీని సమావేశానికి హాజరుకావాలని కోరుతున్నాను ఈ కన్వెన్షను పశ్చిమకృష్ణా ప్రజాపార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు సమావేశమగును.

మదరాసు ప్రజాపార్టీ యాజమాన్యమున గోఖలేహాలులో 28 వ తే॥ సా. 6 గం. బహిరంగసభయందు శ్రీ టి. ప్రకాశంగారు "కాంగ్రెసుతో ఎందుకు పోటీచేయాలి" అను విషయమున ఉపన్యసింతురు.

దుగ్గిరాల సమీపంగా 6 గురి ఘోర దుర్మరణం

ప్రమాదవశాత్తు రైలుక్రింద పడుటచే జరిగిన విషాద సంఘటన

(స్వకీయ విశేషము)

తెనాలి, జూన్ 26 : ముప్పాళ్ళ గ్రామం నుండి కొలకలూరు పెండ్లికి బయలుదేరిన నలుగురు పురుషులు యిద్దరు స్త్రీలు దుగ్గిరాల సమీపంగా రైలుపట్టెన బాటమీద నుండగా మద్రాసుపోయే బ్యూకెనెలు ఇండియాక్రింద పడి దుర్మరణం పొందినట్లు తెలియవచ్చింది ఇందులో యిద్దరు స్త్రీలకాలు కాలువలో పడి పంగం జార్లమూడివద్ద బయటపడినవి. కాలాలను తెనాలి జనరల్ హాస్పిటల్‌కు తీసుకొనివచ్చి కడపటివారు జరిపారు

వృత్తికళాశాలల్లో దరఖాస్తు రుసుం కనీసమార్కులు రానివారికి వాపసు ఇస్తారు

మదరాసు, జూన్ 27 వృత్తికళాశాలల్లో ప్రవేశమునకు ప్రభుత్వమువారు నిర్ణయించిన కనీసపు మార్కులు రానిదరఖాస్తు రుసుమును వాపసు ఇచ్చెదరని పబ్లిక్ వర్క్సు మంత్రి భక్తవత్సలం తెలిపారు ప్రభుత్వమువారు వృత్తికళాశాలల ప్రవేశార్హతకు నిబంధనలు ప్రకటించక పూర్వమే దరఖాస్తులు తీసుకొన్నందువలన కనీసమార్కులు రానిదే దరఖాస్తులను పరిశీలింపరు గనుక దరఖాస్తు రుసుమును వాపసు ఇచ్చుటకు ప్రభుత్వము వారు నిశ్చయించారని మంత్రిగారు తెల్పారు.

సోవియట్ ప్రతిపాదన పరిశీలనకు సమితి సర్వసభ్య సమావేశం

శ్రీ బి. యన్. రావుతో అధ్యక్షుడు నజ్రుల్లా సంప్రతింపులు

సమితి కేంద్ర కార్యాలయం, జూన్ 26 : కొరియా యుద్ధ విరమణకు క్రిందటి శనివారం చేసిన ప్రతిపాదన పరిశీలించే నిమిత్తం రేపు ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు

జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు నజ్రుల్లా ఎంటెజామ్ ఈరోజున సమితిలోని భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ బి. ఎన్ రావుతో సంభాషణలు జరిపారు

అస్వస్థతగా ఉన్న కారణంచేత ఈ రోజున ఎంటెజామ్‌ను కలుసుకొన లేదని సోవియట్ ప్రతినిధి మాలిక్ తెలియ పరిచారు.

జనరల్ అసెంబ్లీ ఫ్లషింగ్ మెడోస్‌లో ఈ అసాధారణ సమావేశం జరిపేలోగా ఎంటెజామును కలుసుకొనడానికి ప్రయత్నిస్తానని కూడా ఆయన తెలియ పరిచారు

న్యూయార్కు నుండి జూలై 26 వ తేదిని బయలుదేరే స్వీడిష్ ప్రయాణీకుల నౌకలో తన కుటుంబంతో యూరపు వెళ్ళడానికి జాకోబ్‌మాలిక్ ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలుస్తున్నది. ఆయన ఈరోజున న్యూయార్కు శివారులలో ఉన్న 'గ్లెన్‌కోవ్'లో గడిపారు.

కొరియాలో పోరాడుతున్న ఉభయ పక్షాల సైన్యాధిపతుల ద్వారా యుద్ధ విరమణకు ఏర్పాటు చేయుటకే మంచి పద్ధతి అని ఇక్కడి ప్రతినిధివర్గాలలో చాలమంది విశ్వసిస్తున్నారు

నజ్రుల్లా ఎంటెజామ్, మాలిక్‌లు సంభాషణలు జరిపే పర్యంతం అమెరికా విదేశాంగశాఖ సోవియట్ ప్రతిపాదనలవల్ల తమ వైఖరి నిర్ధారణ చేసుకొనవని తెలుస్తున్నది

టోకియో ప్రకటనపై ఖండన

టోకియోలోని సమితి సర్వ సైన్యాధిపతి కేంద్ర కార్యాలయంనుండి జరిగిన ప్రకటన అమెరికా ప్రభుత్వవైఖరి వివరించడం లేదనీ, అది కేవలం ఒక వ్యాఖ్యానం మాత్రమే అనీ విదేశాంగశాఖ ప్రతినిధి లింకన్ వైట్ నేడు ప్రకటించారు

జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు నజ్రుల్లా ఎంటెజామ్ నిన్న న్యూయార్కునుండి విమానంలో ఇక్కడికివచ్చారు.

పెకింగు ప్రభుత్వంతో బ్రిటన్ రాయబారాలు

లండన్, జూన్ 26 కొరియాలో యుద్ధం విరమించాలని కమ్యూనిస్టు చైనా జాతీయంగా కోరుతున్నదీ, లేదీ తెలుసు కొనడానికి బ్రిటిష్ ప్రభుత్వం పెకింగు ప్రభుత్వంతో రాయబారాలు జరుపుతుందని ఇక్కడి అధికార వర్గాలవారు నేటిరాత్రి చెబుతున్నారు

కొరియా యుద్ధంలో సమితి తరపున పాల్గొంటున్న 16 దేశాల ప్రతినిధులు ఈ విషయమై ప్రస్తుతం వాషింగ్టన్‌లో సంప్రతింపులు జరుపుతున్నారని కూడా వారు చెప్పారు.

ఈరోజున బ్రిటిష్ మంత్రివర్గం జరిపిన సమావేశానంతరం విదేశాంగ మంత్రి మారిసన్ సోవియట్ ప్రతిపాదన వివరాలు తెలుసుకొనమని న్యూయార్కులోని బ్రిటిష్ ప్రతినిధి సర్ గ్లాడ్విన్ జెబ్‌కు ఆదేశం పంపినట్లు తెలుస్తున్నది ముఖ్యంగా ఈక్రింద సూచించిన కొన్నిటి అంశాలను స్పష్టపరచమని సోవియట్ ప్రతినిధినికోరడం జరుగవచ్చును (1) కొరియాలో పోరాడుతున్న ఉభయ పక్షాలలో ఏయే దేశాలు ఉన్నవి? (2) కొరియా వివాదం పరిష్కరించడానికి గాను సమావేశం జరిగేముందు యుద్ధం నిలుపు చేయాలా? లేక ప్రస్తుతం కేవలం యుద్ధవిరమణ గురించే చర్చించాలా? (3) అట్టి సమావేశంలో చైనా పాల్గొనుటందా? ఫార్మోజా, సమితి లో సభ్యత్వం వంటి విషయాలపై కూడా చర్చించాలని చైనా కోరుతుందా? ఆ రెండువిషయాలపై అంగీకారం కుదిరితే కొరియావివాదం పరిష్కరింపబడినట్లే అని చెకింగుప్రభుత్వం తెలుస్తున్నదా? (4) తటస్థదేశాల ప్రతినిధుల పర్యవేక్షణక్రింద 38-వ అక్షాంశరేఖనుండి ఉభయపక్షాల సైన్యాలు వుపసంహరింపబడడానికి చైనా అంగీకరిస్తుందా?

ఈ ప్రశ్నలకు సోవియట్ యూనియన్ ఇచ్చే సమాధానాలు సంతృప్తికరంగా లేకపోతే మాలిక్ ప్రతిపాదన, ప్రచారానికిగాను ఉద్దేశింపబడినదే నిర్ణయానికి బ్రిటన్ వస్తుందట

ట్రిగ్వీలీ ఆశాభావం

లండన్, జూన్ 26. "నాస్తవంగా కొరియాలో శాంతినెలకొల్పే ఉద్దేశ్యంతోనే సోవియట్ ప్రతినిధి జాకోబ్ మాలిక్ యుద్ధ విరమణకొరకు ప్రతిపాదన చేశారు. ఆయన ప్రతిపాదనను శ్రద్ధతో పరిశీలించవలసివున్నది" అని సమితి ప్రధానకార్యదర్శి ట్రిగ్వీలీ నేడిక్కడ ప్రకటించారు

మాలిక్‌ను కలుసుకుంటారా అని ప్రశ్నించగా ఆయన ఇలా సమాధానం చెప్పారు :- "ఆయనను నేను కలుసుకొనడంవాంఛనీయం ఏదానికి శీఘ్రతరమైనదో ఆయన తాత్కాలికంగా నిర్ణయించడం లేదు"

"ప్రస్తుత పరిస్థితిపట్ల నాకు ఆశాభావం ఉన్నది అయినా యీ విషయంలో అంతిమంగా ఒక నిర్ణయానికి రావడానికి మరికొంతకాలం వేచివుండవలసి వస్తుంది" అని కూడా ఆయన చెప్పారు

ఆప్లాలో విశ్రాంతితీసుకుంటున్న ట్రిగ్వీలీ తన సెలవుకాలం ముగియకముందే విమానంలో లేక్‌సక్సెస్‌కు బయలుదేరారు ఆయన నేటి అవకాశాన్ని లండన్ నేరుగను, అ మెంటనే మరొకవిమానంలో న్యూయార్కుకు బయలుదేరారు

లండన్ విమానాశ్రయం వద్ద సమితిప్రధాన కార్యదర్శి కెనడా విదేశాంగమంత్రి లెస్టర్ పియర్సన్‌తోను, బ్రిటిష్ స్టేట్‌మంత్రి కెన్నెత్ యంగర్‌తోను, విదేశాంగ కార్యాలయంలోని సైనా, కొరియాశాఖాధిపతి ఆర్ హెచ్ స్కాట్‌తోను సంప్రతింపులు జరిపారు.

ఎచిసన్ వ్యాఖ్య

వాషింగ్టన్, జూన్ 26 కొరియాయుద్ధ విరమణకై సమావేశంజరిపే విషయమై నేడు అమెరికన్ ప్రజాప్రతినిధిసభ విదేశాంగవ్యవహారాలకమిటీవారు విదేశాంగమంత్రిఎచిసన్‌ని ప్రశ్నించారు దానికాయన యీ కింది జవాబుయిచ్చారు

"కొరియాలో శాంతివిర్పడినప్పటికీ స్వతంత్ర దేశాలకు సైనిక, ఆర్థికసహాయం చేయవలసిన అవసరమేమీ తగ్గదు అయితే కొరియా సమస్య పరిష్కారమయితే, ఒకఅశాంతపు అంచునుంచి ముందుకు అడుగువెయ్యబోతున్న ప్రపంచం నిమ్మక్కుతిప్పకో గలుగుతుంది

మాలిక్ ప్రతిపాదన బర్మా పర్షియా మొదలైన చోట్ల కమ్యూనిస్టులు వేస్తున్నఎత్తులను కమ్ముటానికి చేసిన ప్రయత్నమా అని వారు ప్రశ్నించగా ఆయన యీ విధంగా జవాబు ఇచ్చారు.

"అట్లాఅయితే అయి వుండవచ్చును రష్యాప్రతిపాదన అర్థంయేమిటో నిశ్చయంగా తెలుసుకోవాలని అమెరికా ప్రయత్నిస్తున్నది ఆ ప్రతిపాదననుబట్టి రష్యావిధానంలో మార్పు వెంటనే దనుకొనటం పొరబాటు మాలిక్ హృదయపూర్వకంగా కొరియాయుద్ధ విరమణను కోరియుండవచ్చును లేదా హృదయ పూర్వకంగా ప్రతిపాదన చేసివుండకపోవచ్చును. యుద్ధ ఖైదీలను జెనీవాసమావేశమందిని అనుసరించి దూస్తామని చైనీయులు, ఉత్తరకొరియన్లు అంగీకరించటం పరిష్కారానికి ముఖ్యావసరం."

జనరల్ రిడ్జివే ప్రకటన

టోకియో, జూన్ 26 : కొరియాలో యుద్ధం విరమించడానికిగాను "ఖండితమైన షరతులపై అంగీకారం కుదిరవలసి ఉన్నా" దని సమితి సర్వసైన్యాధిపతి జనరల్ రిడ్జివే నేడు ప్రకటించాడు

కొరియాలోని పశ్చిమరంగం దర్శించి తిరిగివచ్చిన తరువాత ఆయన పై విధంగా చెప్పారు

సోవియట్ ప్రతినిధి మాలిక్ చేసిన ప్రతిపాదనపై వ్యాఖ్యానించడానికి అమెరికా అధ్యక్షుడు సైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ వాల్టర్ బిలాకరించారు

సింగ్మన్‌రీ నిరాకరణ

పూసాన్, జూన్ 26 : "కొరియాలో కృత్రిమమైన సరిహద్దులు నెలకొల్పడానికి ప్రతిపాదించబడిన శాంతిపథకాలను కొరియా ప్రజలు అంగీకరించ"రని దక్షిణ కొరియా అధ్యక్షుడు సింగ్మన్‌రీ తన రోజున ప్రకటించారు. సోవియట్ ప్రతిపాదన కొరియాకు అవమానకరమైనదని ఆయన చెప్పారు.

టామ్ కోనల్లీ ఉద్బోధ

వాషింగ్టన్, జూన్ 26 సోవియట్ ప్రతినిధి మాలిక్ క్రిందటి శనివారం చేసిన యుద్ధ విరమణ ప్రతిపాదనను శ్రద్ధతో పరిశీలించాలని అమెరికా సెనేటు విదేశాంగ వ్యవహారాల సంఘాధ్యక్షుడు టామ్‌కోనల్లీ నేడు ఉద్బోధించారు

సోవియట్ పత్రిక 'ప్రావ్‌దా' ఉద్బోధ

మాస్కో, జూన్ 26 కొరియా యుద్ధ విరమణకు తోడ్పడడానికి సంసిద్ధంగాఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ చేసిన ప్రకటనను ఇక్కడి వార్తాపత్రికలన్నీ ఈరోజున ప్రచురించినవి.

సోవియట్ వార్తాసంస్థ "టాస్" న్యూయార్కునుండి ఇలా తెలియపరిచినది :

"కొరియా పరిస్థితిగురించి ట్రూమన్ కొత్త విషయాలేమీ ప్రకటించలేదు. ఆయనమాలిక్ ప్రతిపాదనలను తప్పనిసరిగా అంగీకరించవలసి వచ్చినది"

బ్రిటిష్ విదేశాంగమంత్రి హెర్బర్ట్ మారిసన్ కామన్సుసభలో చేసిన ప్రకటనను మాత్రం సోవియట్ వార్తాపత్రికలు ఇంకా ప్రచురించలేదు

మాలిక్ ప్రతిపాదనలపట్ల ప్రపంచ దేశాలన్నీ ఉత్సాహం ప్రదర్శించినట్లు చెప్పడానికి "ప్రావ్‌దా"పత్రిక "లండన్ టైమ్సు", "న్యూయార్కు టైమ్సు" తదితర పశ్చిమ రాజ్యాల పత్రికల వ్యాఖ్యలను ఉదాహరించినది

"ప్రావ్‌దా" పత్రిక ఇలా వ్యాఖ్యానించినది : "కొరియావివాదం పరిష్కారంకావాలనే అమెరికా ప్రయత్నిస్తున్నది అయినా యుద్ధం చిరకాలం కొనసాగడంవల్ల ఎట్టి పరిణామాలు సంభవించేది ప్రపంచంలో శాంతిని కాంక్షించే ప్రజలు గుర్తించారు.

కొరియాలో యుద్ధం నిలుపుచేసి అవివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించినట్లయితే, అంతర్జాతీయ పరిస్థితి తీవ్రం కావడానికి గల కారణాలలో ఒకటి తొలగిపోతుంది.

అవివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి తగిన పరిస్థితి ఏర్పడినదని సోవియట్ ప్రజలు విశ్వసిస్తున్నారు కొరియా ప్రజలను కానివలాగా చేయడం గుర్తరమని ఒక ఏడాదిపోరాటంవల్ల అమెరికనులు గుర్తించారు.

పర్షియాకు మారిసన్ హెచ్చరిక

(1-వ పేజీ తరువాయి)

మెస్సీనా టాంకులు, టాంకుల సిబ్బందితో నిండి ఉన్నదని తెలుస్తున్నది

సూయజ్ కాలువ ప్రాంతంలో ఉన్న బ్రిటిష్ సేనలు త్వరలో ఇక్కడికి రావచ్చునని కైరోలో అభిజ్ఞవర్గాలు నేటిరాత్రి సూచించారు

అయితే ఇరాన్, పర్షియాలలో సైనిక సంచలనమేమీ జరగలేదని బ్రిటిష్ యుద్ధ కార్యాలయం ప్రకటించినది

నిన్న ఇక్కడ జరిగిన ఆలోచనలో ఆంగ్లో ఇరానియన్ నూనె కంపెనీ మాజీ మేనేజరు శ్రీ కే రేపుపొద్దున లండన్ వెళ్లబోతున్నట్లు తెలిసినది బ్రిటిష్ రాయబారి సలహామీద శ్రీ కే బాస్రా వచ్చేశారు

ఆంగ్లో ఇరానియన్ కంపెనీ నిరసన

నూనె కర్మాగారాలను స్వాధీన పరచుకొనేందుకు పర్షియా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఆంగ్లో ఇరానియన్ కంపెనీ నేడు ఆక్షేపణ తెలియ జేసినది

రోజువారీ అమ్మకాల డబ్బును పర్షియన్ బ్యాంకులో జమకట్టాలని ఉత్తరువు చేసినందుకూ, అమ్మకాల శాఖకు ఒకపర్షియన్‌ను అధికారిగా నియమించినందుకూ, కంపెనీ ప్రచారశాఖను పోలీసులచేత మూసివేయించినందుకూ కంపెనీ నిరసన తెలిపినది

సైనిక విచారణలో మరణదండనకు అవకాశమిస్తున్న 'విద్రోహ నివారణ చట్టం' అమలు జరిగితే విదేశీ సిబ్బంది ఉండటం అసాధ్యమని కంపెనీ ప్రతినిధి పర్షియా ప్రభుత్వానికి స్పష్టపరిచారు

బ్రిటిష్ ఓవర్సీస్ విమానకంపెనీ విమానాలు అబదాన్ నుండి బ్రిటిష్ సిబ్బంది కుటుంబాలను తీసుకుని బయలుదేరుతుండగా పెట్రోలుఖరీదు చెల్లించవలసినదని పర్షియన్ అధికారులు విమానాల అధికారులదగ్గర సొమ్ము లేనందువల్ల అంగ్లో ఇరానియన్ కంపెనీ దానిని చెల్లించినది.

పర్షియాలో తీవ్రప్రమాదం : ఎచిసన్ ఆందోళన

వాషింగ్టన్, జూన్ 26. పర్షియాలో ఏర్పడిన విపరీత పరిస్థితి పరాకాష్ఠకు దారితీస్తున్నదని అమెరికా విదేశాంగమంత్రి ఎచిసన్ నేడిక్కడ ప్రకటించారు. ఆంగ్లో-పర్షియన్ నూనె తగాదాలో ఆశా మూడక విషయాలేమీ కనిపించటం లేదని ఆయన అన్నారు

విదేశాలకు ఆర్థిక, సైనిక సహాయాలు చేసే నిమిత్తం ప్రెసిడెంటు ట్రూమన్ ప్రతిపాదించిన 850 కోట్ల డాలర్ల కార్యక్రమంమీద ప్రజాసభ విదేశ వ్యవహారాల కమిటీ ఎదట వాఙ్మూలం ఇస్తూ ఆయన పై అభిప్రాయాన్ని వెల్లడించారు

"మధ్యప్రాచ్యపు నూనె సప్లయి స్వ

F R E E
SCHOLARSHIP

మా ఎ ఎం ఐ ఇ మరియు ఓవర్సీర్ - డ్రాఫ్ట్స్‌మెన్ కోర్సులకు కొద్దిగా ఫ్రీ స్థానాలు ఖాళీలు, సగము జీతము స్కాలరు షిప్పులు యివ్వబడును కోరినవారికి ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారము ఉచితముగా పంపబడును మీరు ప్యూసయిన హెచ్చు పరీక్ష, చేరదలచిన కోర్సు తెలియపరచండి మీ అడ్రెసు వ్రాసి, స్టాంపు అంటించిన పాడుగాటి కవరు పంపండి వివరములకు.

ప్రిన్సిపాల్, మద్రాసు కాలేజి,
97, స్వామి నాయక్ వీధి,
చింతాద్రిపేట, మద్రాసు - 2

ప్రకటన

నెలకు రు 100నుంచి 300 వరకు విరామకాలంలో గడించండి ఉచితముగ పంపబడు వివరములకు వ్రాయండి Western Textiles,Ludhiana 17

పెట్టర్ సర్విసింగ్

* అన్ని స్పేరు సామాన్లు
* నాబిల్స్, ఎలిమెంట్లు ఫ్యూయల్ పంపులు
* ఇంజన్ రిపేర్లు

పోపూరి సన్స్,
పోస్టుబాక్సు 83, కాన్వెంటువీధి,
విజయవాడ.

టెండరు నోటీసు

పోర్టు ఆఫీసు, కాకినాడ

దీనివల్ల తెలుపునది ఏమనగా 1951-52 సంవత్సరమునకు కాకినాడ పోర్టు కన్సర్వెన్సీ బోర్డువారికి యీ దిగువ నుదహరింపబడిన సామానులు వగైరాలు సప్లయి చేయుటకు 18-7-1951 తేదీ బుధవారము 10 గంటలవరకు టెండర్లు తీసికొనబడును.

టెండరు ఫారములు, సామానులలిస్టు ప్రతి అయిటెముయొక్క ఒక సెట్టుకు ఒక రూపాయి చొప్పున కొక్కటము పంపించినయెడల కాకినాడ పోర్టు ఆఫీసరువారివద్దనుండి దొరుకును

(1) రంగులు, నూనెలు
(2) ఇంజనుల కుపయోగపడే నూనెలు వగైరా
(3) కిసలీ మరియు కొబ్బరి తాళ్లు
(4) లోహపు సామానులు, తదితర సామానులు.
(5) డ్రెడ్జరులు, టగ్గులు, లాంచీలు మొదలగునవి మరమ్మతు చేయుటకు, ఇతర విషయములు కాకినాడ పోర్టు ఆఫీసరువారికి వ్రాసి తెలుసుకొనవచ్చును.

పోర్టు ఆఫీసరు

అన్ని మందులషాపులలోను లభిస్తుంది



ఫోనిక్స్ పంఖాలు

(1951 MODEL, AC/DC

మీకు పరిపూర్ణ సంతృప్తి నిస్తున్నవి

చిత్తూరు మినహా మిగతా ఆంధ్ర జిల్లాలకు ముఖ్య డిస్ట్రిబ్యూటర్లు —

మాక్ డోవెల్ & కంపెనీ లిమిటెడ్
పి. బి. నెం 86, మద్రాసు

టెండరు

యిరాక్రింది లైటింగు సామానులు సప్లయి చేయుటకుగాను టెండరు నెల్లూరుజిల్లా శింగరాయకొండ పంచాయతీ బోర్డు ప్రెసిడెంటుగారిచే తే 1—7—51 వరకూ కోరబడుచూ వున్నవి

1. స్ట్రీటు లైటింగునకుగాను 300 క్యాండిల్ పవరుగల ప్రిమస్; ఆప్టిమస్ లేక పెట్రోమాక్స్ గ్యాసు లైట్లు (ఫారిక్)కి సప్లయి చేయుటకున్ను,
2. పదరు లైట్ల స్పేరుపార్టులు

(సం) ఎన్ సుబ్బారావు,
పంచాయతీబోర్డు ప్రెసిడెంటు,
శింగరాయకొండ, నెల్లూరు జిల్లా, 22-6-51

The WORKER requires a

పనివానికి నమ్మకమైన గడియారం కావాలి

గడియారం వాడే వ్యక్తి దానిని దీర్ఘకాలం తీవ్రమైన అదుర్లకు, క్రిమికు లోనుచేసేప్పుడు, అట్టి గడియారం విడ వకుండ పనిచేసేందుకు, ఖచితంగా కైము చూపేందుకు నుంచి దృఢమైనదిగా వుండాలి పనివాని గడియారం నమ్మకమైనది కావాలి! "వజ్రాండ్" గడియారాలు నిరంతరం కఠినమైన వాడుకకు తట్టుకొనేట్లు చేయబడ్డవి అది వేళ ఖచితంగా చూపుచు నమ్మకంగావుంటవి ఒక "వజ్రాండ్" గడియారం డబ్బుకు పొందగల ఉత్తమమైన విలువ

వస్తు ఎండ్ వాచ్ కంపెనీ
బొంబాయి - కలకత్తా

క్వీన్ ఆనీ
15 జ్యాయల్సు
నికిల్ సిల్వర్ కేసు-ఎనర్ స్ట్రైట్ స్టీల్ బ్యాండ్‌తో
రు. 78/-

The WEST END WATCH Co.
BOMBAY CALCUTTA



హైదరాబాదు కాంగ్రెసు వాదుల్లో అనైక్యత

రాజకీయవర్గాల్లో భయాందోళనలు

హైదరాబాదు, జూన్ 26 పోలీసుచర్య జరిగి జరగంగానే సంస్థాన వ్యవహారాలు ఎంతటి అందోళనను కలిగించినవో సరిగ్గా అదే మోస్తరుగానే నేడు సంస్థాన కాంగ్రెసువాదుల్లో విభేదాలు తీవ్రరూపం ధరించడం ఇక్కడి రాజకీయవర్గాల్లో చాలా ఆందోళనను కలిగిస్తున్నవి తమకు విశ్వాస లేకపోవడాన్ని బయట పెట్టుకోవడంతో హైదరాబాదు కాంగ్రెసు మళ్లీ తిరుగుబాటు తిరుగాన్నే ఎన్నుకొన్నదని నిష్పక్షపాతి పరిశీలకులు భావిస్తున్నారు అందులోనూ ఇదో అదో అంటే జనరల్ ఎన్నికలు జరగనున్న ఈ సందర్భంలో వారిలోవంటి అనైక్యత ప్రదర్శించడం ఎంతమాత్రమూ ఉచితంకాదని వారి ఆశయం ఇప్పటికి ఈ పరిస్థితుల్లో అసలు ఇప్పటి ఎన్నికల సంఘాన్నే రద్దుచేసి, సంఘవ్యవస్థ తిరుగుకు ఎన్నికలను జరుపుకు పోవలసిందిగా భారతికాంగ్రెసు అధ్యక్షుడు ప్రదేశ కాంగ్రెసు సంఘాన్ని ఆదేశిస్తే ఆదేశించవచ్చునని కొంతమంది అనుకొంటున్నారు. అన్ని వర్గాలవారి ఆదరాన్ని పొందగల కొత్త ఎన్నికల సంఘం అతి తరువాతి ఏర్పడవచ్చు

ప్రముఖ కాంగ్రెసు నాయకుడైన హరిశ్చంద్ర హెడాగారు ప్రస్తుతి సమస్యా పరిష్కారానికి ఇంకొకమార్గం సూచించారు పద్దనేవారిని మినహాయించి, వికారాబాదులో సమావేశమైన అఖిల హైదరాబాదు కాంగ్రెసు సంఘంవారు నిర్ణయించిన ప్రకారం ఎన్నికల సంఘంలోని వ్యక్తులపేర్లను భారతి కాంగ్రెసు అధ్యక్షుడు పరిష్కారంగా ప్రకటించాలి సంఘఎన్నికలు ముగిసి, కొత్త ఎన్నికలసంఘం ఏర్పడేదాకా ఇప్పటి ఈ ఎన్నికల సంఘమే పని సాగింపనివ్వాలి

మీ రంగారెడ్డిగారు ప్రాతినిధ్య మివ్వని ఒకానొక తెలంగాణా కాంగ్రెసువారు వర్గానికి ప్రాతినిధ్య మిచ్చుటకై తొమ్మిదో మనిషిని ఈ ఎన్నికల సంఘంలో చేర్చుకోవనవన్న స్వామి రామానంద తీర్థగారి అభిప్రాయాన్ని హెడాగారు ఆక్షేపిస్తూ విమర్శించారు. ఆ లెక్కకు వస్తే స్వామి రామానందులున్ను, ముకుందరావు పెడిగాంకర్ గారున్ను ప్రాతినిధ్యమివ్వని మహారాష్ట్రీయులుకూడా ఎన్నికల సంఘంలో ప్రాతినిధ్యం కోరవచ్చునన్నారు 'అఖిల హైదరాబాదు నాయకుడు' గా పేర్కొదగిన రామానంద తీర్థ గారి ప్రాతినిధ్యం లేకుండా మిగిలి పోయిన అన్ని వర్గాలకూ ప్రాతినిధిగా ఎందుకనుకోగూడదని అన్నారు అసలు బిందూగారు కాంగ్రెసు కార్యదర్శి మొహన్లాల్ గౌతమ్‌గారి ఆహ్వానికి అంగీకరించియుండ వలసిందనీ, కాంగ్రెసు అధ్యక్షుని చమత్కారంలో, తమ కేర్పడినటువంటి ముఖ్యమైన అభిప్రాయ భేదాలను బిందూగారు డా॥ చెన్నారెడ్డి గారితో చర్చించివుంటే నిజంగానే సంతృప్తికరమైన పరిష్కార మార్గం ఏర్పడియుండునని ఆయన వెల్లడించారు.

గొల్లపల్లి గ్రామ సేవకుల శిక్షణ సమాప్తి

హిందూపురం, జూన్ 28. జూన్ 7 వ తేదీనుండి గొల్లపల్లి గ్రామంలో గ్రామాభ్యుదయ ప్రణాళిక క్రింద నడుపబడుచుండిన గ్రామ సేవకుల శిక్షణ శిబిర కార్యకలాపం 18 వ తేదీ పాయంత్రంతో పూర్తి అయినది ఆనాడు జరిగిన సభకు అధ్యక్షత వహించిన హరేసముద్రం వరసింగరావుగారు ఈ శిక్షణ శిబిరమును జయప్రదంగా నిర్వహించిన శ్రీ జి రామశాస్త్రి, శ్రీ డి సూర్యనారాయణరావుగారల కార్యదీక్షను కొనియాడుచూ గ్రామ సేవకులు తమతమ గ్రామాలలో చేయవలసిన కార్యక్రమములను, విధులను గురించి చెప్పారు శ్రీ రామశాస్త్రిగారును శ్రీ సూర్యనారాయణరావుగారును, శిక్షణ శిబిరమును నిర్వహించుటయందు తోడ్పడిన వారెల్లరకు కృతజ్ఞత తెలియజేశారు

ఈ శిబిరంలో హిందూపురం, పరిగి, మడకశిరా తాలూకాలనుండి వచ్చిన 24 మంది గ్రామస్థులకు, శిక్షణయివ్వబడింది గాంధీజీనిర్మాణ కార్యక్రమము, నూతన పంచాయతీ రాజ్య నిర్వహణ, గ్రామస్థుల విధులు, స్వయపాయము, రుణములు, పనిముట్లు, సహకార సంఘాలు, నెట్లుకాటడం, కంపోస్టు చేయు విధానం, గ్రామ పారిశుద్ధ్యము మున్నగు విషయాలలో శిక్షణ గరపబడింది ప్రసిద్ధ నిర్మాణ కార్యకర్త, ఆంధ్ర గ్రామసేవక శిక్షణాలయం మాజీ ప్రిన్సిపాలు అయిన, తిల్లాప్రగడ ప్రకాశరాయుడుగారు 16, 17 వ తేదీలలో ఈ శిబిరానికేతెంచి, గాంధీజీ నిర్మాణ కార్యక్రమమును, దానిని అమలు పెట్టవలసిన విధానమునుగూర్చి ఉపన్యాసము లిచ్చారు

శిక్షణపొందిన అభ్యర్థులకు 18 వ తేదీ జరిగిన సభలో యోగ్యతా పత్రములు ఇవ్వబడినవి అటల పోటీలలో, పరీక్షలో గెలుపొందిన అభ్యర్థులకు ముడుకర తాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షులు పి. ఏ. ఆనంద కృష్ణయ్యగారు బహుమతులు యిచ్చారు

గ్రామ సేవకసంఘ స్థాపన

ఈ గ్రామసేవక శిక్షణాలయంలో తర్ఫీదు పొందిన 24 మంది గ్రామసేవకులు 18 వ తేదీ యారల్ జెల్ ఫేరు ఆఫీసరు డి సూర్యనారాయణరావుగారి అధ్యక్షతన సమావేశమై 'గ్రామ సేవక' సంఘమను పేరిట ఒక సంస్థను స్థాపించి, అందులకు సభ్యత్వ రుసుము నెలకు 2 అణాలుగా నిర్ణయించారు ప్రతి రెండు మాసములకు ఒకసారియైన ఒక గ్రామంలో సమావేశమై గ్రామ పారిశుద్ధ్యమును కంపోస్టు ప్రదర్శనము, నూలువడికు ప్రదర్శనము, బహిరంగ సభలు జరిపి గ్రామస్థులను నిర్మాణ కార్యక్రమములో పడిపించుటకు నిశ్చయించారు రాబోవు సమావేశం ఆగస్టు 10వ తేదీ మేళవాయి గ్రామంలో జరుపుటకు నిర్ణయించిరి. ఈ సంఘమునకు పాపసానిపల్లి పి ఆర్ సుబ్బారెడ్డిగారిని అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు ఈ సంఘమునకు ప్రభుత్వం తిరిగి తగినంత సహాయం చేసెదమని గ్రామాభ్యుదయాధికారి మాట యిచ్చారు (స్వ వి.)

ఆహారధాన్యాల వసూలు పద్ధతి

దర్యాప్తు సంఘం సిఫార్సులు

హైదరాబాదు, జూన్ 26 భూమిపన్నుతో లంకెగా ఆహార ధాన్యాల లెవి వసూళ్లు చేయు పద్ధతి హైదరాబాదు ప్రభుత్వంవారు సి వి కరుణాకర మీనన్‌గారి అధ్యక్షతను ఏర్పాటు చేసిన ఆహార దర్యాప్తు సంఘంవారి సిఫార్సుల్లో ముఖ్యమైందిగా కనిపిస్తున్నది

ఆ సంఘానికి నియమింప బడింది మొత్తం ముగ్గురు సభ్యులు. మీనన్‌గారు అధ్యక్షులు కూడపాటి రామచంద్రరావుగారూ, టి. కేశవాచారిగారూ అందులోని మిగిలినయిద్దరు ఈ సంఘంవారు 180 పేజీల ఒక నివేదికను సరఫరాల మంత్రి వివాయకరావు విద్యాలంకారుగారికి సమర్పించుకొన్నారు ఈ సంఘం వారు అసలు ఫిబ్రవరి 12-వ తేదీనాడు తమ పనికి ఉపక్రమించారు. సంస్థానంలోని అన్ని ప్రాంతాలూ వెళ్ళారు ధాన్యసేకరణ, పంపకము, హైదరాబాదు కోఆపరేటివ్ కమర్షియల్ కార్పొరేషన్ పనిచేస్తున్న పద్ధతి మొదలైన అన్ని అంశాలను గురించి సవివరంగా దర్యాప్తు చేశారు

ఈ సంఘంవారు చేసిన సిఫార్సులను అనుసరించి ధాన్య సేకరణ యికమీదట భూమి పన్నుతో లంకె చేయబడుతుంది

ఏదో ఒక పరిమాణానికి లోపుగా భూమిపన్ను చెల్లించే సాగుబడిదారు తాము చెల్లించవలసిన పన్నును నగదు రూపంగానూ ధాన్య రూపంగా చెల్లించవలసి వుంటుంది. చెరకు పంటను ఈలెవి పద్ధతినుంచి మినహాయిస్తూ సంఘంవారు సిఫార్సుచేశారు ప్రస్తుతం ఇన్ ఫార్మల్ (మూజువాణీ) రేషనింగుఉన్న ప్రాంతాలకుగూడా స్టాటూటరీ (చట్టబద్ధమైన) రేషనింగును విస్తరింపజేసి, సర్వసమ ప్రమైన జనానికి కనీస్తంగా 12 ఔన్సుల రేషన్లు లభించేటట్లు చేయడం ఈ సంఘం వారు చేసిన సిఫార్సులో ఇంకొకటి ఇందు మూలంగా బస్తీ ప్రాంతాల్లో దొంగ వర్తకం తొలగిపోతుందనీ, పల్లెపట్టులనుంచి ఆహార ధాన్యాలు ధారాళంగా బస్తీలకు వెళ్లడం తగ్గిపోగలదనీ సంఘంవారు అభిప్రాయ పడుతున్నారు. కొత్తలెవి పద్ధతి మూలంగా ఏటా 4½ లక్షల టన్నుల ఆహార ధాన్యాలను అనాయాసంగా సేకరింపవచ్చునని విశ్వసింపబడుతున్నది అంటే, ఇంతవరకూ సేకరింపబడుతూ వస్తున్న గరిష్ఠ పరిమాణానికి లక్ష టన్నులు ఎక్కువ సేకరింప బడతాయన్నమాట

అధికాహారోత్పత్తి ఉద్యమాన్ని పెంపొందింపజేసి, హైదరాబాదును ఆహార విషయంలో స్వయం సమృద్ధంగా చేయడానికి గూడా ఈ సంఘంవారు చాలా సూచనలు చేశారు.

సంస్థానమంతటా విరిపిగా గ్రంథాలయాల స్థాపన

హైదరాబాదు ప్రభుత్వంవారి సంకల్పం

సికిందరాబాదు, జూన్ 27 సంస్థానమంతటా విరివిగా గ్రంథాలయాలు స్థాపించడానికి హైదరాబాదుప్రభుత్వంవారు గట్టిగా యోచిస్తున్నారు ఇందును గురించిన ఒక ప్రణాళికను వారిప్పుడు పరిశీలిస్తున్నారు

హైదరాబాదు సికిందరాబాదు నగరాల్లో సంస్థాన గ్రంథాలయం తాలూకు శాఖలను శాఖలు నెలకొల్పుతారట ఒక్కొక్క జిల్లా ముఖ్యపట్టణంలోనూ, ఒక్కొక్కటి వంతున మొత్తం 16 మొదటి తరగతి గ్రంథాలయాలు స్థాపిస్తారట. ఒక్కొక్క తాలూకా ముఖ్య పట్టణంలోనూ ఒక్కొక్కటి వంతున 124 రెండవ తరగతి గ్రంథాలయాలు కూడా ఏర్పాటుచేస్తారట.

బద్వేలులో కలరావల్ల ఇద్దరి మరణం

బద్వేలు, జూన్ 28: పాతబస్సు స్టాండు వద్దవున్న కొట్టములలో నివసిస్తున్న యిద్దరు స్త్రీలు నిన్న పాయంకాలం కలరావల్ల మరణించారు కందిమల్లాయపల్లె మఠంలో వ్యాపించిన కలరా యింకా పూర్తిగా సమసిపోలేదు. ఆరోగ్యశాఖవారు తగుశ్రద్ధ చూపుచున్నారు. (స్వ. వి)

వరంగల్లు జిల్లా గ్రామాల్లో 7 గురి ఖూనీ

సంఘద్రోహుల రాక్షస చర్య

హైదరాబాదు, జూన్ 26: వరంగల్లు జిల్లాకు చెందిన తిమ్మన్నపేట, రాకంపల్లి గ్రామాల్లో మొన్న 24 వ తేదీనాడు సంఘ ప్రతికూలవాదులు కొందరు 7 మందిని ఖూనీ చేసినట్లు ఇవాళ ఇక్కడి అధికార పూర్వకంగా తెలిసింది. హంతకుల వెంటబడి తిరుమలాచిన హోంగార్డుల్లో కలు గురికి కూడ దెబ్బలు తగిలాయి.

హైదరాబాదు ప్రభుత్వ హోం మంత్రియం కేపాద్రిగారు అక్కడి సంగతులను ఉన్నవున్నట్లు స్వయంగా తెలుసుకోవడానికై ఆ గ్రామాలకు ఈ వారంలో వెళ్ళారామన్నారు

హెబియస్ కార్పస్ అర్జీల తోసివేత

సికిందరాబాదు, జూన్ 26: అక్రమ నిర్బంధాలూ, దొంగవర్తకమూ చేసి వారన్నవేరానికి ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం మేరకు నిర్బంధింపలో పెట్టబడియున్న అయిదుగురు వర్తకులకు గాను వాకులు చేయబడిన హెబియస్ కార్పస్ అర్జీలను హైదరాబాదు హైకోర్టుకు చెందిన న్యాయమూర్తులు శ్రీ శ్రీపతిరావు, శ్రీ సూర్యనారాయణరావుగార్లు నేటిదినం త్రోసిపారవేశారు

కమ్యూనిస్టు డెటెన్యూ ఒకరిని తరపున దాఖలైన ఇంకొక హెబియస్ కార్పస్ అర్జీనికూడా పదిరు న్యాయమూర్తులు తోసివేశారు.

అగ్నిప్రమాదాలు

చెన్నూరు గ్రామంలో 100 ఇండ్లు పరశురామప్రీతి

కడప, జూన్ 25 ఈ తాలూకా చెన్నూరుగ్రామంలో యీ 28 వ సంభవించిన అగ్నిప్రమాదంవల్ల 100 ఇండ్లు కాలిపోయినవి. దాదాపు 80 వేల రూపాయల నష్టం వాటిల్లినది ఈ ప్రమాదంవల్ల నష్టపడినవారంతా బీదవారేనని తెలుస్తున్నది

మోడమీదిపల్లె

కడప తాలూకా మోడమీదిపల్లె గ్రామములో యీ 28 వ సంభవించిన అగ్నిప్రమాదంవల్ల హరిజనుల తాలూకు 80 పూరి ఇండ్లు పరశురామప్రీతి అయినది కట్టుబట్టలు తప్ప మిగతా సామానులన్నీ మంటలపాలై పోయినవి. నిరాశ్రయులకు కంట్రోలుధరకు బియ్యం కేటులను సప్లయిచేస్తు, ఆడవినుండి కలపతెచ్చుకొనుటకు లైసెన్సు యిప్పించవలసిందిగా తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు లక్క సంగిరెడ్డిగారు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

నగరి

ఇదట కోళ్ళవీధిలో యీ 26 వ తేదీ తెల్లవారుఝాము 4 గంటలకు అగ్నిప్రమాదం సంభవించుటచే 8 పూరి ఇండ్లు తగులబడిపోయినవి.

గాలావారిపల్లె

కడపజిల్లా రాజంపేట సమీపమందున్న యీ గ్రామంలో 24 వ తేదీ రాత్రి 11 గంటలకు అగ్నిప్రమాదం సంభవించినది 100 ఇండ్లు, 100 పుట్ల ధాన్యము, ఒక ఆవు పూర్తిగా తగులబడిపోయినది నష్టం సుమారు 8 వేల రూ.లు ఉంటుంది.

ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు జూన్ 24 ఇక్కడకు 8 మైళ్ళ దూరంలో యున్న కొత్తపల్లి గ్రామంలో ఒక మిద్దెకు నిప్పంటుకుని, ఒక పిల్లవానికి వడుములవరకూ కాలిందని, ఒక దూడ కాలిపోయిందని తెలిసింది. గ్రామస్థులంతా చేరి అగ్నిని చల్లార్చారు.

తొండమాడలం స్కూలులో అగ్నిప్రమాదం

చెన్నపట్నం, జూన్ 27 ఈ వారి మధ్యాహ్నం 12 గంటలపుడు తొండమాడలం స్కూలుభవనంలో ఒక వెదుర్లపాక నిప్పంటుకొని ప్రమాదం జరిగింది-అగ్నికుపాక దగ్ధం వారు రాకముందే బాలబాలురు మంటలను చల్లార్చగల్గినారు.

పత్రికా కార్మికుల పిటిషను

జూన్ 28 నాటికి వాయిదా

చెన్నపట్నం, జూన్ 26 ఇండియన్ ఎక్స్‌ప్రెస్ స్వదేశీ మిత్రత పత్రికలయు, స్పెన్సరు కంపెనీ పనివారికిని యజమానులకు మధ్య జీతనములు, కరువు భత్యములు మున్నగు విషయములు గూర్చి ఏర్పడియున్న తగాయిదాలను పారిశ్రామిక ట్రిబ్యునల్ విచారణకు పెట్టవలసినదిగా కుండమన్ ఉత్తరువు జారీ చేయవలెననీ, పనివారల తరఫున హైకోర్టు నందు దాఖలైన అసలు దరఖాస్తులు విచారణ వచ్చేలోగా పనివారలకు తాత్కాలిక పరిహార మివ్వవలెనను దరఖాస్తు యీ వారం న్యాయమూర్తి కృష్ణస్వామయ్యరు గారి ఎదుట పెలవుకోర్టులో విచారణకు వచ్చెను మదరాసు ముఖ్యమంత్రి సలహాపై సమ్మె విరమించినను, యజమానులు పనివారిని పనిలో చేర్చుకోక లాకౌటు విధించినట్లు అయియున్నదని కార్మికుల తరఫున దరఖాస్తులో తెలుపబడియున్న అంశము నిజానిజమును ప్రభుత్వం నుండి కనుక్కొని కాంటరు అఫిడవిటు దాఖలు చేయుటకు ఒకరోజు వ్యవధి కావాలని ప్రభుత్వ న్యాయవాది విన్నవించెను కార్మికుల న్యాయవాది యీవిధమైన వాయిదాగూర్చి ఆక్షేపణ తెలుపనందున విచారణను జూన్ 28 వ తేదీ గురువారంవరకు వాయిదా వేసినట్లు న్యాయమూర్తి ప్రకటించెను.

చేనేత సత్యాగ్రహం

మద్రాసు 25 ఈరోజు పెద్రపేరియేటు ముందు సత్యాగ్రహము చేయుటకై చాకలిపేటనుండి. లింగయ్యగారి నాయకత్వమున బయలు దేరిన 11 మంది సత్యాగ్రహులను తిరువత్తూరు హైరోడ్డుమీద పోలీసులు అరెస్టు చేశారు. వీరుగాక మైలాపూరులో 11 గురు, ట్రిప్లికేనులో 6 గురు, సైదాపేటలో 36 గురు, చూలైలో 11 గురు చేనేత సత్యాగ్రహులు అరెస్టయినారు నేడు అరెస్టయిన వారి మొత్తము సంఖ్య 75

ఈ 21 నుంచి 25 వరకు తెనాలి, మంగళగిరి, హిందూపురం, ధర్మవరం, జమ్మలమడుగు, అనంతపురం, పెనుగొండ, ఏలూరు, నూజివీడు, ప్రొద్దుటూరులలో కూడా చేనేత వారు సత్యాగ్రహ ప్రదర్శనలు జరిపినట్లు వార్తలు వచ్చాయి.

తెలుగు భాషాసమితి

మద్రాసు, జూన్ 25 కళాప్రపూర్ణ డా॥ చిలుకూరి నారాయణరావు, పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగార్ల అకాల మృత్యువులవల్ల ఆంధ్రదేశమునకు, అందు ముఖ్యముగా ఆంధ్ర సారస్వత లోకమునకు తీరని లోటు వాటిల్లినందుకున్ను తెలుగు భాషా సమితి, విజ్ఞాన సర్వస్వకార్యాలయమువారు సంతాప సూచకంగా తమ కార్యాలయమును ఈమధ్యాహ్నము మూసివేశారు.

గాంధీ స్మారక స్తూపం

చెన్నపట్నం జూన్ 26 గాంధీస్మారక స్తూపము గ్రంథాలయము, మ్యూజియం మొదలగు వాటిని బిన్‌హాన్ వద్ద అయోధ్యకుప్పంలో విసెంటు శిలామిగ్రహం ఎరుముగా నుంచే ఖాళీజాగాలో తిరిగ్గించుటకు నుంచిదని గాంధీస్తూపం స్మారక కమిటీ కార్యదర్శికి మదరాసు డిప్యూటీ మేయరు కృష్ణప్పర్, మాజీ మేయరు యం రాధకృష్ణపిళ్ళ ఆర్. ఆర్ దళవాయి ఏ ఆర్ బి ఆచార్ ప్రభృతులు సూచించి యున్నారు ఈ కార్యము నకై పై స్థలమును ప్రభుత్వమువారు యివ్వగలరని కూడా వారు ఆశిస్తున్నారు.

నాణ్యత - అందము

ప్రపంచ ప్రసిద్ధిచెందిన యీ గడియారములు కేవలము వాడుకదార్లకొరకు దిగుమతి చేయబడినవి. అన్ని వాచీలు స్విస్ తయారు వరిగా హైం మూవుమెంటు గ్యారంటీ యివ్వబడును. 17 జాయల్సు అమర్చిన వాచీలు 5 సం॥లు గ్యారంటీ 15 జాయల్సువి 5 సం॥లు 7జాయల్సువి 2 సం॥లు మిగిలినవి 1 సం॥ గ్యారంటీ ఒక గ్యారంటీ సర్టిఫికేటు ఒరిజినల్ ప్లాస్టిక్ వాచి కేసు, పట్టా ప్రతి వాచీతోను సంపబడును వాచీలు ఇన్‌స్యూరు చేసిన వి పి పార్సిలులో సంపబడును పాకింగు, పోస్టేజి, పేల్సుటాక్సు ఉచితము

ఉచితము! తుట్లులేని ఒకఅమెరికన్ ప్లాస్టిక్ మనీపర్సు 15-7-51 వరకు ప్రతివాచీతోను ఉచితంగా సప్లయిచేయబడును

కర్వెక్సు సైజు 7½

క్యా నం			ధర రు
410	రోల్డుగోల్డు కేసు	5 జాయల్సు	48
508	..	7 .	60
605	క్రోం స్టీల్‌బ్యాక్	15 ..	72
606	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15 ..	72
105	గోల్డు గోల్డు స్టీల్ బ్యాక్-అప్టిక్ గ్లాసుతో	17 ..	84

చిన్న కాండు సైజు 8½

308	రోల్డుగోల్డు కేసు	జాయల్సుతో	36
406	..	5 జాయల్సు	48
504	..	7 ..	60
604	క్రోం స్టీల్‌బ్యాక్	15 ..	72
602	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15 ..	72



వాటర్ ప్రూఫ్ సెంటర్ సెకండ్ రేడియం డయల్ సైజు 10½

608	క్రోం స్టీల్‌బ్యాక్	15 జాయల్సు	72
610	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15 ..	72
701	క్రోం స్టీల్‌బ్యాక్ అల్ ప్రూఫ్	17 ..	84
1002-20	మైక్రోన్సు గోల్డు కేసు అల్ ప్రూఫ్	17 ..	120
702	క్రోంస్టీల్‌బ్యాక్ (చిన్నది 8½) సైజు అల్‌ప్రూఫ్	15 .	84
1003	క్రోం స్టీల్‌బ్యాక్ (చిన్నది 8½) సైజు అల్‌ప్రూఫ్	17 ..	120

టానూ సైజు 6½

క్యా నం			ధర రు.
412	రోల్డుగోల్డు కేసు	5 జాయల్సు	48
510	.	7 ..	60
607	క్రోం స్టీల్‌బ్యాక్	15 ..	72
608	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15 ..	72
706	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్ అప్టిక్ గ్లాసుతో	17 ..	84

స్త్రీల సైజు 6½

512	రోల్డుగోల్డు కేసు	5 జాయల్సు	60
611	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15 ..	72
107	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్ అప్టిక్‌గ్లాసు విల్లుదారం	15 ..	84
1006-20	మైక్రోన్సు గోల్డు కేసు-ఎర్రని సెండర్ సెకండ్. విల్లుదారం	17 ..	120
1006-18	క్యా గోల్డుకేసు	15 ..	120

సెంటర్ సెకండ్ సైజు 9½

309	క్రోం కేసు	జాయల్సుతో	36
404	రోల్డుగోల్డు కేసు	5 జాయల్సు	48
502	..	7 ..	60
603	క్రోం స్టీల్‌బ్యాక్	15 ..	72
604	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15 ..	72
1004-20	మైక్రోన్సు గోల్డు	17 ..	120

సైంటిస్టులు - పాకెట్ వాచీలు

302	ఇంగ్లీషు అలారం టేబిల్‌క్లాక్ పెద్ద సైజు విగ్గరగా అలారంకొట్టునది	36
201	జర్మన్ పాకెట్‌వాచి. క్రోం కేసు. సాదాదయల్	24
301	జర్మన్ పాకెట్‌వాచి. రోల్డుగోల్డు కేసు, రేడియం డయల్	36

SWISS WATCH Co. P B No. 3552, BOMBAY 4

కార్‌బైడ్ గ్యాస్ లాంతర్లు

ధరలు తగ్గించబడినవి

పదేండ్లు గ్యారంటీ యివ్వబడిన శ్రేష్ఠమైన కొత్త లాంతర్లు. మంచి దేదీప్యమానమైన కాంతి కలవి వెంటనే ఆర్డరు యివ్వండి ఖరీదు రు 18/-. పోస్టేజి ప్యాకింగు రు 2/-. రెండు వారాల తర్వాత ఖరీదు రు 36/-లు అవుతుంది

STANDARD W Co
Post Box No 288,
CALCUTTA 1



LAL (8)



జర్మన్ తయారి

పులి

డీసెలు యింజన్

హరిజాంబర్, సింగిల్ సిలిండర్ కోల్డస్టార్టు, పోర్ స్ట్రోక్, సింగిల్ ఫ్లైవీల్, బోర్స్ ఇంజెక్టర్, ఎస్ కే ఎఫ్ బాల్ & రోలర్ బేరింగులు హెవీడ్యూటి

22 హెచ్. పి. రు 2,500/-
10 హెచ్. పి. రు. 1

క్రీడా రంగం

సిమ్లా హాకీ టూర్నమెంటు

సిమ్లా, జూన్ 26: పంజాబ్ హాట్ వదర్ టూర్నమెంటు సెమిఫైనల్‌లో పంజాబ్ పోలీసుజట్టుకు, మధ్యభారత్ పోలీసుజట్టుకు నేటి సాయంకాలం జరిగిన ఆట 'డ్రా'అయినది. ఉభయపక్షాలవారు ఒక్కొక్క గోలు చేశారు

అదనంగా మరొక అరగంటసేపు ఆట జరిగినా విజయం నిజయం సాధింపలేక పోయినది.

విల్లింగ్డన్ కప్ హాకీ

మద్రాసు, జూన్ 27 విల్లింగ్డన్ కప్ హాకీ టూర్నమెంటులో గత సాయంకాలం స్టేడియమ్‌లో జరిగినఆటలో కాంబరం బి ఎ ఎఫ్ జట్టు 2-0 పోట్లతో ఎస్ బి ఎ ఎ జట్టును ఓడించారు

ఇన్విటేషన్ ఫుట్‌బాల్ టూర్నమెంటు

మద్రాసు, జూన్ 27: గత సాయంకాలం ఎస్ బి. ఎ. ఎ. గ్రౌండులో జరిగిన సెమిఫైనల్ ఆటలో బి. అండ్ సి. మిల్స్ జట్టు 4-1 పోట్లతో కె జి. ఎఫ్. సేవలర్ క్లబ్‌జట్టును ఓడించారు

బిలియర్డ్సు ఛాంపియన్‌కు బంగారుపతకం బహూకరణ

బొంబాయి, జూన్ 26: క్రిందటి ఆదివారం ఇక్కడి ఇండియా-క్రికెట్ క్లబ్ సెలవిలు దినాలలోజరిగిన ఉత్సవంలో ఇండియా బిలియర్డ్సు ఛాంపియన్ విల్సన్ జోన్సుకుబంగారు పతకం బహూకరించి బడినది ఈ పతకాన్ని కలకత్తాలోని 'స్పోర్టులైట్' పత్రిక బహూకరించింది

వింబుల్‌డన్ టెన్నిస్

వింబుల్‌డన్ (లండన్), జూన్ 26: ఈ రోజున వర్షంకురిసిన కారణంగా ఆల్ ఇంగ్లండు లాన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్పు ఆటలు మూడున్నర గంటలు ఆలస్యంగా ప్రారంభమైనవి అందువల్ల కొలదిపోటీలు మాత్రమే జరిగినవి

అమెరికన్ మహిళలు లూయీస్రో, డోరిస్ హార్ట్, జాన్సీఛాఫీ, మార్గరెట్ డూపాంట్, షర్లీఫ్రై, బీవర్లీబేకర్ తమ మొదటి రౌండు పోటీలలో గెలుపొందారు. ఇంగ్లండు ఛాంపియన్ జీ వాకర్‌స్మిత్ కూడా గెలుపొందినది

డా॥ పి. సోమసుందర నాయకరుగారు, ఆరోగ్యశాఖ అసిస్టెంటు డైరక్టరుగానూ, డా॥ కె ఎస్. విశ్వనాథనుగారు, డిప్టీడైరెక్టరుగానూ జూలయి 15 వ తేదీ నుండి నియమింపబడ్డారు.

ఇంగ్లీషు షార్టుహాండు పరీక్షా ఫలితాలు

మద్రాసు, జూన్ 26. గత ఏప్రిల్‌లో ప్రభుత్వం నిర్వహించిన షార్టుహాండ్ (ఇంగ్లీషు) పరీక్షా ఫలితాలు దిగువ ప్రకటిస్తున్నాము

ఇంగ్లీషుషార్ట్‌హాండ్-హైయర్ గ్రేడ్

1-వ తరగతి - 3925 మాత్రం.

2-వ తరగతి - 387 938 1394 2008 2568 2768 3086 3798 3928 24 26 29 టు 34 38 39 4104 4217 21 28 4320 21 4487 4888 4943 45 99 5001 38 5101 04 37 48 49 5256 5430 5567 68 5816-ఏ 28 27 29 35 43 47 55 57 58 6407 6517 6929-బి 7110 7580 7989 40 8219 8810 14 8705 96 8802 9240 9526 9680 9872 9971 10176 179 10681 11040

హైస్పీడు టెస్టులు

150 - మాటల పోటీ

2-వ తరగతి. - 5961 68 65 68 71 75 81.

180 - మాటల పోటీ

2-వ తరగతి. - 5990 6000 6017.

200-మాటల పోటీలో ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు

ఆటలు మూడున్నరగంటలు ఆలస్యంగా ప్రారంభమైనవి అందువల్ల కొలదిపోటీలు మాత్రమే జరిగినవి

ఆంధ్రరాష్ట్ర నిర్మాణ ప్రయత్నం

ఎన్నికలకుముందే సరిహద్దుల నిర్ణయం జరుగవచ్చునని వెంకట్రావుగారి ప్రకటన

విజయవాడ, జూన్ 27 సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికై ప్రయత్నాలు జరుగుతున్నవని, ఎన్నికలకుముందే భారతప్రభుత్వం సరిహద్దులను నిర్ణయించడం, ఆర్థిక విషయాలను పరిష్కరించడం జరుగవచ్చునని ఆ భా. కాంగ్రెస్ కార్యదర్శి కళా వెంకట్రావుగారు వెల్లడించారు

కాని రాష్ట్రం త్వరగా రావాలనుకొంటే, మద్రాసునగరం తమకు రావాలని ఆంధ్రులు పట్టు బట్టకూడదని వెంకట్రావుగారు హెచ్చరించారు

ఇప్పటిదాకా రాష్ట్రం రాకపోవడానికి కారణం, విభజనసంఘ నివేదికపై ప్రకాశంగారు అసమ్మతి తెలపడమేనని అన్నారు పార్లమెంటులోని మిగతా భాషా ప్రాంతాలకు చెందినసభ్యులు ఆంధ్రరాష్ట్ర సత్వర నిర్మాణానికి తోడుపడవచ్చునని, తాము ఆశిస్తున్నట్లు రావుగారు చెప్పారు

స్వామి సీతారాంగారి ఆంధ్రరాష్ట్ర ప్రబోధం

నిడదవోలు, జూన్ 23 విశ్వయాత్రను వ్యవస్థాపకుడు స్వామి సీతారాంగారు తమ 'ఆంధ్రానందయాత్రి' సందర్భంలో కాలినడకను వాడపల్లి నుండి యిక్కడకు వచ్చారు తమ బృందముతో వచ్చిన స్వామిజీకి తెల్లాప్రగడ ప్రకాశరాయుడు గారు హృదయతమి చ్చారు. సాయంకాలం ప్రకాశరాయుడు గారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో 1911 నుండి ఆంధ్రరాష్ట్ర వుద్యమ చరిత్రను వివరించి, యీవుద్యమాన్ని ఆరంభించిన మిగిలిన మహనీయులందరూ మరణించగా, తాము తమ జీవితకాలంలోనైనా ఆంధ్రరాష్ట్రాన్ని సాధించే దీక్షతో 16-8-51 నుండి ఆమరణాంత ప్రాయోపవేశం తలపెట్టినామన్నారు నిర్ణీతమైన కాలిఖితులోగా ఆంధ్రరాష్ట్ర అవతరణం కలుగకపోతే ఆంధ్రులందరూ పన్నుల నిరాకరణోద్యమాన్ని ఆరంభించి, అహింసామార్గంలో సత్యాగ్రహాన్ని ప్రారంభించాలని హెచ్చరించారు సభవారు ఆంధ్రరాష్ట్రాన్ని స్థాపింప చేయమని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ చేసిన తీర్మానాన్ని తిరుమూలంగా భారతఅధ్యక్షునికి అందచేశారు స్వామిజీ తమ బృందంతో బాగల్లుకు వెళ్లారు.

స్వామి సీతారాంగారికి కళా వెంకట్రావుగారి సందేశం

విజయవాడ, జూన్ 25 ప్రస్తుతం పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటిస్తున్న స్వామి సీతారాంగారికి చేరి చలపతిగారి ద్వారా కళా వెంకట్రావుగారు ఒక సందేశం పంపినట్లు తెలుస్తున్నది అట్టోబరు 2 లోగా ఆంధ్రరాష్ట్ర స్థాపనం జరిపించుకోమని ఆంధ్ర ప్రజానీకాన్ని స్వామి సీతారాంగారు ప్రబోధిస్తున్నందుకు వెంకట్రావుగారు తమ హర్షాన్ని వెలిబుచ్చారు. ప్రత్యేకరాష్ట్ర నిర్మాణానికి ప్రభుత్వం అంగీకరించకపోతే స్వామి సీతారాంగారు ప్రాయోపవేశం చేస్తామన్నందువల్ల పలువురికి బాధ, ఆందోళన కలుగకలదనీ, స్వామిజీ ఇంతటి తీవ్రచర్య తీసుకోవటం శోచనీయం కావనీ కళా వెంకట్రావుగారు తమ సందేశంలో తెలియచేశారు.

ఇదే మాదిరి అభిప్రాయాన్ని రాజేశ్వరి సెక్రటరీగారు కూడా స్వామి సీతారాంగారికి వ్రాసిన లేఖలో వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది. ఆంధ్రరాష్ట్ర స్థాపన విషయంలో స్వామి సీతారాం ప్రధాని సెక్రటరీగార్లు దర్శించుకొనే అవకాశం త్వరలో సమకూర్చ గలదని మా వార్తా ఆమె ఆ లేఖలో వ్రాశారట. (స్వ. వి.)

ఎన్. జి. రంగాగారి సందేశం

నిడుదవోలు, జూన్ 28: స్వామి సీతారాంగారు ఆంధ్రరాష్ట్ర పాదయాత్రగా ప్రారంభించిన 'ఆంధ్రానందయాత్ర' లక్ష్యాన్ని బలపరుస్తూ ఎన్ జి. రంగాగారు దిగువవిధంగా ఒక ప్రకటన చేశారు

భారతరాజ్యాంగాన్ని సవరించబోయేటప్పుడు భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణం విషయం తాము ప్రస్తావించినప్పుడు, తదనంతరము కొందరు పార్లమెంటు సభ్యులు యిదేసమస్యపై రాయబారము పెట్టినప్పుడు భారత ప్రధాని నెహ్రూగారిచ్చిన సమాధానాలవల్ల యిప్పటిలో భాషాప్రయుక్త రాష్ట్రవిభజన మనేది అటు ప్రభుత్వానికీ కానీ, యిటు కాంగ్రెసుకు కానీ, ప్రధానంగా తోచటంలేదని, ఈ సమయంలో స్వామి సీతారాంగారు పూనిన దీక్షా పర్యవసానంగా రాష్ట్రావతరణాన్ని గూర్చి క్రొత్తగా ఆశలు అంకురిస్తున్నాయని, రంగాగారు అన్నారు రెండేళ్లవాడు దేశభక్త కొండా వెంకటప్పయ్యగారి నిర్యాణానంతరం ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికిగా ను దీక్షపూనుకొన్న స్వామి సీతారాంగారిని ప్రజలందరూ బలపరచి, వారు సూచించగల విధానాలలో పంచరించి ఆంధ్రరాష్ట్రాన్ని అవతరింపచేయాలని రంగాగారు తమ ప్రకటనలో పేర్కొన్నారు

ఎస్టేట్ డ్యూటీ బిల్లు రాష్ట్రాల అభిప్రాయాలకై తాఖీదులు

హైదరాబాదు, జూన్ 25 తాము ప్రతిపాదించదలపెట్టిన ఎస్టేట్ డ్యూటీ బిల్లుపై మీ మీ అభిప్రాయాలు వెంటనే తెలుపవలసిందని ఇండియా ప్రభుత్వంవారు వివిధ రాష్ట్రాలవారిని కోరినట్లు సమాచారం తెలిసింది.

హైదరాబాదు ప్రభుత్వంవారు సిద్ధాంతరీత్యా దానికి సమ్మతించినట్లు తెలుస్తున్నది

॥ శ్రీ ॥ ప్రొఫెసరు యజ్ఞనారాయణయ్యరు

॥ శ్రీ ॥ ఎస్ వి యజ్ఞనారాయణయ్యరు గారి మరణమునకై విచారం తెల్పుచు, వారు అధ్యక్షులుగా నున్నటి యు సి ఎస్ కాలేజీలయాలన్నీ శుక్రవారం మధ్యాహ్నం మూసివేశారు.

రేడియో

జూన్ 29 శుక్రవారం

విజయవాడ

ఉ॥ 7-0 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరె 7 30 మద్రాసు వరె 8-0 నుండి 8 15 వరకు ఆంగ్లమున వా॥

మ॥ 1-0 మద్రాసు (బి) వరె 1 30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 నుండి 2-0 వరకు తెలుగున వా॥ 4 0 నుండి 4 30 వరకు చిత్రవాణి (బి)

సా॥ 5 30 షేక్ అరుపాహాబ్ నాదస్వరం 6-0 ఆంగ్లమున వా॥ 6-10 సాంఘిక ప్రకటనలు వాతావరణము 6-20 విజయవాడరేడియో ఆర్కెస్ట్రా 6-30 గ్రామస్థుల కార్యక్రమము-మద్రాసు (బి) వరె 7 0 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమము-మద్రాసు (బి) వరె 7-30 సంగీతకచేరి 7-45 వస్తుక విశేషము-ప్రసంగము 8-0 జానీసంయుక్త సత్కధా కాలక్షేపము అమ్మల నిశ్వనారం 9 0 ఆంగ్లమున వా॥ 9 15 నుండి 9-30 వరకు చిత్రవాణి (బి)

మద్రాసు (ఎ)

ఉ॥ 7-0 స్వాగతము 7 15 తమిళమున వా॥ 7 30 గారీశంకర్ నారాయణ్ 8-0 నుండి 8 15 వరకు ఆంగ్లమున వా॥.

మ॥ 12-30 పి ఎ వుస్సు 1-0 మహిళామండలి (తమిళమున) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 పిల్లల సంగీతము (బి) 2-0 తమిళమున వా॥ 2-10 హిందీపాఠము (తమిళమున) 2 30 నుండి 2 45 వరకు గానసమంజరి (బి) 4-0 మద్రాసు (బి) వరె 4-30 నుండి 5 వరకు పాశ్చాత్య సంగీతము (బి)

సా॥ 5-30 పార్వతి తంగమ్మ 6 0 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము (ఆంగ్లమున) 6-20 ఎం కణ్ణమిరాజా 7 0 జి ఎస్ లక్ష్మి 7-15 తమిళమున వా॥ 7 30 "నవజీవనం" (బి) 7-45 జంత్ర సమ్మేళనము 8 0 గీతమంజరి (బి) 8-15 టి సూర్యప్రకాశరావు 9 ఆంగ్లమున వా॥ 9-15 కార్మికుల కార్యక్రమ ప్రసంగము-వి వి గిరి 9-30 నుండి 10-30 వరకు మద్రాసు (బి) వరె

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానం (బి) 7-30 నుండి 8-15 వరకు మద్రాసు (ఎ) వరె

మ॥ 12 కార్మికుల కార్యక్రమము 12 30 మద్రాసు (ఎ) వరె 1 గీతమంజరి (బి) 1-30 మద్రాసు (ఎ) వరె 1-40 పిల్లల సంగీతము (బి) 1 50 తెలుగున వా॥ 2 వయోలిన్ విలయ విద్వాంసుడు 2-10 హిందీపాఠము 2 30 నుండి 2-45 వరకు మద్రాసు (ఎ) వరె 4 ఆర్ ఎల్ కృష్ణమూర్తియర్ వయోలిన్ 4-30 నుండి 5 వరకు మద్రాసు (ఎ) వరె

సా॥ 5-30 మద్రాసు (ఎ) వరె 6-20 సాయంసంగీతము (బి) 6-30 గ్రామస్థుల కార్యక్రమము సమకాలిక త్రతిధ్వనులు-శ్రీనాథుని శృంగార ఘట్టములు ప్రసంగము పూరయ సమకాలము-తరంగం విశేషా లేమిటి? ప్రకటనలు తరువు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమము శివోహం-దూరదర్శనము 7-30 కన్నడమున ప్రసంగము 7-45 మద్రాసు (ఎ) వరె 8 తమిళమున వార్తలు 8-15 మద్రాసు (ఎ) వరె 9-30 శ్రోతలు కోరిన పాటలు (బి) 10 నుండి 10-30 వరకు పట్నం సుబ్రమణ్యయ్యర్ కృతులు.

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7 15 నేటి కార్యక్రమ సమీక్ష (హిందీలో) 7-30 శాస్త్రీయ సంగీతము 7 50 మధురగీతం (బి) 8 ఆంగ్లమున వా॥ 8-15 శరదాకు బుజాకాకే 8-45 అబ్దుల్ హరీబుజకర్ బాగి (క్లా. బి.) 9 నుండి 9 15 వరకు ఉర్దూలో వా॥

మ॥ 12-30 శరదాకు బుజాకాకే 12-50 మహారాష్ట్రమున వా॥ 1 వయోలిన్ (బి) 1 10 ఫిలిం గీతాలు 1 40 సితార్ (బి) 1-50 నుండి 2 వరకు తెలుగున వా॥

సా॥ 5-30 మహారాష్ట్రమున కార్యక్రమము 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6-20 పి మువేర్కర్ 6-45 గ్రామసీమ 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ 7-45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8-10 నైతికసూత్రి సమర్పణీయమా దర్శ 8-30 కారకచేర సంగీతము 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలోవా॥ 9-30 నుండి 10-15 వరకు శాస్త్రీయ సంగీతము

మదరాసు ధరలు

మద్రాసు, జూన్ 27:

బంగారు-పెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరణ 1-8 పెద్దదుకాణాల్లో పేల్చుటాక్సులతో మ 80 0 0 పెట్టా బంగారు తులం 116 12 0 మూస బంగారు 114 12 0 పీనుపెండి తులం 100-8 (కొత్త) 203 0 0 పెండి తులం 1-8 2-1-3

వేరుశెనగ: (531 పౌ 1-8 ఎక్సుబోస్టా గిడ్డంగుల మెషీన్, పేల్చుటాక్సులో సహా) కొత్త

కొరమాండల్	223-0-0
కడిరి	230-0-0
వేరుశనగగింజ ఎక్సుపెల్లర్ మిల్ 3%	
నెల్లూరు (500 పౌ)	మ 440-0-0
కొబ్బరి కూడ (37½ పౌనుల గల బస్తా) ఒకటి-	
కోకనాడ (ఎస్ ఎస్ బ్రాండ్)	మ 40 12 9
కారికల్	మ 40-8 9

ఆముదం

500 పౌనుల గల బస్తా ఒకటి	
"తిరువత్తూర్"	మ. 535 0 0

పంచదార

పారి ("దక్షియ")	మ 102-0-2

విద్యాసంస్థలకు చేరియున్న విద్యార్థి వసతి గృహములను నీల్సు టాక్సు నుండి మినహాయించినట్లు ప్రభుత్వం వారు ఉత్తరువు చేశారు.

సెండరు నోటీసు

సదరన్ రైల్వే గ్రెయిను పావులకు సరకుల సప్లయి నిమిత్తము టెండర్లు

గ్రెయినుపావులకు దిగువ సరుకులు సప్లయిచేయుటకు, ఒక్కొక్క జోనుకు ఒక్కొక్క సరుకుకు విడివిడిగా టెండర్లు, చేర్చక్, జాయింట్ పర్చేజింగుబోర్డు, సదరన్ గ్రూప్ C/o సూపరింటెండెంటు, రైల్వే గ్రెయిన్ పావ్సు, సదరన్ రైల్వే, మద్రాసు వీచిస్టేషన్ బిల్డింగ్సు, మద్రాసు 1, వారిచే 19-7-51 తేది మధ్యాహ్నము 3 గంటలవరకు తీసుకొనబడును.

2 జోన్ I సదరన్ రైల్వే, మద్రాసు కావలసిన సరుకులు:

(1) కందిపప్పు
(2) మినపపప్పు
(3) శనగపప్పు
(4) నువ్వులనూనె
(5) కర్రీ ఆయిల్
(6) పుప్పు
(7) పెసరపప్పు

3 జోన్ II. సదరన్ రైల్వే, తిరుచునాపల్లి కావలసిన సరుకులు:

(1) కందిపప్పు
(2) మినపపప్పు
(3) శనగపప్పు
(4) నువ్వులనూనె
(5) కొబ్బరినూనె
(6) పుప్పు

4. టెండర్లు పెట్టదలచినవారు తమ టెండర్లను నిర్ణీత ఫారములో పంపవలెను. ఫారము ఖరీదు క్రింద రు 1(ఒక్కొక్కజోనుకు ఒక్కొక్క సరుకుకు) మద్రాసు, పార్కు టౌన్, సదరన్ రైల్వే పే-మాస్టరు అండ్ కాషియర్‌కు చెల్లించి, దినపనంతరకమందారు ఆఫీసునుండి పెద్యాలు, స్పెసిఫికేషనుతో పాటు టెండరు ఫారము పొందవచ్చును. టెండరు ఫారము ఒకరికి మరియొకరికి మార్చుకొనగూడదు దాని ఖరీదు వాపసు చేయబడదు.

నిర్ణీతమైన ప్రోఫార్మాలో ఒరిజినలులో ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు పంపితే కే, టెండర్లు విచారింపబడును. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు ప్రోఫార్మా దినపనంతరకందారు ఆఫీసునుండి ఉచితముగా పొందవచ్చును.

పన్ను విధింపదగిన ఆదాయము లేక అందువల్ల టాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు ప్రోఫార్మాలో పంపలేని టెండరుదారుల్లు ఆ విధముగా ఒక ప్రమాణపూర్వకమైన అఫిడవిటును వ్రాసి దాని యథార్థతను గురించి అందుకు సంబంధించిన ఇన్‌కంటాక్సు ఆఫీసరుచేత గూడ సంతకము చేయించి పంపవలెను.

నోటు:-ఏ టెండరైనను అంగీకరించబడిన తరువాత, గెలుపొందిన టెండరుదారు, ఆయా జోనుకు సంబంధించిన ఆఫీసరు ఇన్‌చార్జి (గ్రెయిన్ పావ్సు) గారితో కంట్రాక్టు వ్రాసుకొనవలసియున్నదనునిమయము టెండరుదారులు స్పష్టముగా తెలిసికొనవలెను.

చేర్మన్,
జాయింట్ పర్చేజింగ్ బోర్డు,
(సదరన్ రైల్వే, లండ్ బి. ఎన్. రైల్వే)
సూపరింటెండెంటు ఆఫీసు, రైల్వే గ్రెయిన్ పావ్సు, సదరన్ రైల్వే, మద్రాసు, వీచిస్టేషన్ బిల్డింగ్సు, మద్రాసు-1. 26-6-51.

ఘనసారచందిని

తిరుపతి, తెలుపు, పసిమి, తురుపుగల తీపి మనుషువ్యాధులకు అందించును నీపాకు 1-4/4 అనుపానమునకు కందిని అత్తరు నీపాకు రు. 1½, పోస్టేజి ప్రత్యేకం. పి ఎస్ అండ్ కంపెనీ, తియ్యేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

బొంబాయి పెండి బంగారు మార్కెట్

బొంబాయి, జూన్ 27: నేటి మధ్యాహ్నం 2 గంటకు బొంబాయి పెండి బంగారు మార్కెట్ ధరలు: పెండి (100 తు) రు 198-2-0, బంగారం (తు 1 కి) రు 115-5-0; పొడి (తు 1 కి) రు 79-2-0.

మీరు మెక్లీన్‌తో నేడు పళ్లు తోముకున్నారా?

నోటిని పరిమళభరిత మొనర్చి దుర్వాసనను నివారిస్తుంది

అద్దాలను మెరిపించే మీ ఇనుప్పళ్లను పంరక్షిస్తుంది

పళ్లమీది మరకలను తొలగించి వాటిని ధవళతర మొనర్చుతుంది

ఒక్క ట్యూబు మెక్లీన్స్ టూత్‌పేస్టు కొనండి అది ఎంత శుభ్రంగా స్వచ్ఛంగా ఉంటో చూడండి. పొగడుగా ముద్రించిన ట్యూబు, మెరిసే తెల్లని కాప్సిల్, మరియు మూత. ఆధునిక విజ్ఞానశాస్త్రానుసారం చేయగలంత పరిశుభ్రంగా శక్తివంతంగా మెక్లీన్స్ తయారైనది గనుక, దాని కనుగుణ ఇంతగా శ్రద్ధవహించడం అవసరం. ఇదుచిరంజీవా

నేడే మెక్లీన్స్ కొనండి!



పాండియన్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

హెడ్ ఆఫీసు మధురై

వారి కాతాదారుల సౌకర్యార్థమై మద్రాసులోను తిరువేంద్రంలోను దిగువ విలాసములందు తమ బ్రాంచీలను తెరచియున్నారని తెలుప సంతసించుచున్నారు లైఫ్‌సీలకు సర్వీసులకు పింక్వయిరీలు కోరబడుచున్నవి

మద్రాసు — 80 తెంబుదాస్‌వీధి, జార్జిటౌన్

తిరువేంద్రం — మెయిన్‌రోడ్డు

1-7-1951

యేసుక్రీస్తు ఎవరు?

ఆయన రక్షకుడని యెందుకు అనేక చోటులయందలి కొట్లకొలదిగా నున్నవారు చెప్పుదురు?

మీరు యేసుక్రీస్తు ప్రభువుయొక్క జీవితచరిత్ర చదువుకొన కోరినయెడల ఏ ఖర్చు పెట్టుకొనకుండ ఈ క్రింది విలాసమునకు వ్రాయండి.

జీవ ప్రకాశము, రామాయపట్టణము, నెల్లూరు జిల్లా

If you wish to receive a free correspondence course on the Life of Christ in Telugu please address your request to JEVA PRAKASAM RAMAPATNAM NELLORE DISTRICT

సింధియా

మదరాసు — రంగూను రెగ్యులర్ సర్వీసు

ఎస్. ఎస్. "ఎంగ్లిస్టన్"

పైన తెల్పిన స్టీమెండు స్టీమరు ప్రయాణమునకోసం సరకులతోను

8-7-51 తేది

మద్రాసునుంచి రంగూనుకు బయలుదేరనున్నది. ఇందు ఒకటి, రెండవ తరగతులలోను డెక్ తరగతిలోను కావలసినంత స్థలమున్నది ప్రయాణము చేయదలచి, కావలసిన స్థాన్ పోర్టు తలిగియున్నవారు బుకింగుకు ఇతర వివరములకు దిగువ తెల్పినవారికి వ్రాయగోరెదము లేదా వారిని చూడగోరెదము

కే. పి. వి. షేక్ మహమ్మద్ రౌతర్ అండ్ కో.,

41, లింగి చెట్టి వీధి, మద్రాసు 1.

టెలిగ్రాం అడ్రసు "JALANATH", మద్రాసు. టెలిఫోన్ నం 4972.

జాన్ స్టీమెండు బ్రోకర్లు: ఎ యస్ సాతక్ తంబి మారికర్ అండ్ కో, 25, ఎర్రబాలాచెట్టి వీధి, జి టి. మద్రాసు. ఫోన్: 4728

ట్రావెన్కూర్ రబ్బర్ వర్క్సు, తిరువేంద్రం.

చిరకాలం మన్నికకు, హాయికి, మా పాదరక్షలు "TRW" చూచి కొనండి

అరుగుదలకు తరుగుదలకు తట్టుకొనును

ఇంకను మేము, షూలు, స్టీటింగు, సైకిల్ టైర్లు, ట్యూబులు, ఇన్‌సర్టర్, గర్రీ టైర్లు, ఎబోనైట్ సామానులు, ట్యూబింగులు, బిరడాలు, బెంటు షూలు, ఫ్లాట్ & పి బెల్టులు, ఇతర అనేకము లైన ఆటోమోటివ్, పారిశ్రామిక పరికరములు, పోతపోసినవి, అచ్చుతీసినవి తయారుచేయుదుము మా క్రొత్త ఆట బొమ్మలు, కూడములు, చేతి తొడుగులు మొదలైనవి ప్రత్యేక విశేషము వివరములకు, అధికారము పొందిన డిస్ట్రిబ్యూటర్లు.

కనరిచ్ అండ్ కో., 27, జనరల్ పాటర్సు రోడ్డు, మౌంట్ రోడ్డు, మద్రాసు-2



మనకు ఒక దినమునకు 2 ఔన్సుల క్రొవ్వుపదార్థము అవసరము

ఒక సామాన్య వుదుపునకు లేక స్త్రీకి ఒక దినమునకు 2 ఔన్సుల క్రొవ్వుపదార్థము అవసరము సరియైన ఆహారములో నుండవలసిన ఐదు ఆవశ్యక ఆహార వస్తువులలో క్రొవ్వుపదార్థము ఒకటి. అది అంతయు సంపూర్ణ ఆరోగ్యము మరియు బలమునకు ఆవశ్యకమ. అది ఈ విధముగానున్నవి: (విటమినులు) పండ్లు మరియు కూరగాయలు (వండనివైతే మేలు), కాలేయము; (లోహములు) పాలు, గ్రుడ్లు, జున్ను, చేపలు, గోధుమ, ఐర్పలకూర; (ప్రోటీన్లు) పాలు, గ్రుడ్లు, మాంసము, గింజలు, పప్పులు, చేపలు, గోధుమ; (కార్బోహైడ్రేట్లు) ధాన్యములతోపాటు ధాన్యములంతయు, బంగాళాదుంపలు, అరటిపండ్లు; (క్రొవ్వుపదార్థములు) గింజలు, వంటకువాడు నూనెలు, క్రొవ్వుగల మాంసము మరియు చేపలు శుద్ధమైన వంట క్రొవ్వుపదార్థముగురించి చెప్పవలెనంటె, అత్యుత్తమమైన వాటిలో డాల్డా ఒక్కటి అది పుష్టికరమైనది మరియు ఆరోగ్యకరమైనది మరియు అన్నివిధములైన వంటలకు తగినదునుపంటిది. అది పీలుచేయబడిన దల్పాలో అమ్మబడుచున్నది, మరియు అది ఎల్లప్పుడు శుభ్రముగాను, క్రొత్తగాను ఉండును.

మీ ధాన్యాదుల రేషన్‌ను ఎలాగ ఇంక ఎక్కువకాలము వచ్చేటట్టు చేయుట ఉచిత సలహాకొరకు ఇవ్వాళో—లేక ఏరోజైనను వ్రాయండి

ది డాల్డా అడ్వైసరీ సర్వీస్

పోస్టుబాక్సు నంబరు 353, బొంబాయి 1

RVM. 1544/79 TL

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty St, Madras.

కేవలం శబ్ద మాధుర్యతకు
నునుపైన పెట్టెకు.. సాంకేతిక నిర్దుష్టతకు
మీరు విశ్వాసముతో
నమ్మదగిన టెస్లా రేడియోలు



టెస్లా సంధాని
6 ప్రయోజనముల వాల్వులతో చేయబడిన ఏసి పెటు విస్పష్టముగా వినిపించుటకు మలచబడిన బ్యాండ్ స్ప్రెడ్ ట్యూనింగు స్పేషాలిటీతో పెద్దగ కనబడు తయారు

మీరు ఎన్నుకొనుటకు 4 గొప్ప మాడల్సు కలవు.
ప్రతిది ఖరీదులో శ్రేష్ఠమైనది. వాటిని మీ టెస్లా డీలరుదగ్గర చూడండి.



టెస్లా ఏరీ
5 ప్రయోజనముల వాల్వు ఏసి రిసీవరు. వారసత్వ పెట్టె ఎంపికలు లోపల మీటర్లలోను కాని పరచి చేయబడిన బ్యాండియా తయారీ



టెస్లా బార్గో
6 ప్రయోజనముల వాల్వులతో 8 వాల్వుల శక్తిగ్రహణము ఏసి పెటులు అన్ని మాడల్సులోను ఎస్ వైలకల సౌండ్ స్పీకరు. గ్రామోఫోన్ పికప్‌కు జాక్సు



టెస్లా తయారీ
5 ప్రయోజనములగల 7 వాల్వుల శక్తిగ్రహణము పోర్టబుల్ పెట్టె ఏసి/డిసి మెయిన్సు.

ANY TIME - ANYWHERE WITH TESLA

మీరు బుబ్బు టెస్లాను వినియోగించండి వానికి మీరు సంతోషిస్తారు

టెస్లా (ఇండియా) రేడియో మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
11/18, హార్నిమన్ సర్కిల్ — బొంబాయి 1.